




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 101 వెల : 4 బుధవారం 26 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ వెల్లడి



న్యూఢిల్లీ : కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో మిగతా 2లో...

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం



/రాయపూర్ : ఛత్తీస్ గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మిగతా 2లో...

# వరదముంపు, అగ్ని ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి

- జీహెచ్‌ఎంసీ, హైడ్రా కీలక నిర్ణయం..
- రెండు కమిటీల ఏర్పాటు చేయాలని నిర్ణయించిన కమిషనర్లు




హైదరాబాద్: నగరంలో వరుసగా జరుగుతోన్న అగ్ని ప్రమాదాలు, వర్షాకాలంలో ఎదురయ్యే వరద ముంపు నివారణకు పరిష్కారంపై గ్రేటర్ మిగతా 2లో...

# ప్రజల సొమ్ముతో శీష్‌మహాల్ కట్టుకున్నారు

- ఢిల్లీని లండన్‌గా మారుస్తానని ట్రాఫిక్ జామ్‌లకు నిలయంగా మార్చేశారు
- ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలతో కలిసి అవినీతికి పాల్పడ్డారు
- మేము మాత్రం కలిసి కట్టుగా దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నాం
- బీజేపీ సర్కారు పేదల కోసం ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించేందుకు సిద్ధమవుతోంది'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



వివరాలు 2లో



తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు

# గ్రీన్ సిగ్నల్

- మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు
- మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

హైదరాబాద్,మార్చి25 : ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూ ర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు మిగతా 2లో...




వివరాలు 2లో

# జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

- లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు



హైదరాబాద్ :టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభు త్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ మిగతా 2లో...



# ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

## ఇంజినీర్ మనోజ్‌కుమార్‌గా గుర్తింపు

హైదరాబాద్ : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. మిగతా 2లో...

# న్యాయవాది ఇజ్రాయెల్ హత్య కేసులో ఎలక్ట్రీషియన్ దస్తగిరి అరెస్ట్

- ఓ వాచ్‌మెన్ భార్యతో దస్తగిరికి వివాహేతర సంబంధం
- తనకుటుంబాన్ని వేరేప్రాంతానికి మార్చిన వాచ్‌మెన్
- అందుకు ఇజ్రాయెల్ కారణమని కక్ష్యతో హత్య



హైదరాబాద్: చంపాపేటలో న్యాయ వాది ఎర్రబాపు ఇజ్రాయెల్(56) హత్యకే సులో నిందితుడు ఎలక్ట్రీషియన్ గులాం దస్త గిరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివాహేతర సంబంధానికి అడ్డొచ్చాడనే కక్ష తో అదే ప్రాంతంలో ఉంటున్న ఎలక్ట్రీషియన్ దస్తగిరి(50) సోమవారం ఉదయం న్యాయ వాది ఇజ్రాయెల్‌ను దారుణంగా హత్య చేశా డు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఐఎస్ సదన్ పోలీసులు మంగళవారం నిందితుడిని అరెస్ట్ చేశారు. మిగతా 2లో...

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

- గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం
- విచారణ ఎప్రిల్ 2కు వాయిదా



న్యూఢిల్లీ : తెలంగాణ లో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచార ణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయి దా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మా సనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలే దని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా మిగతా 2లో...

## తెలంగాణ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ : కొత్త మంత్రుల సందడి

5లో

## 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు : మంత్రి లోకేష్ దిశానిర్దేశం

5లో

బుధవారం 26 మార్చి 2025

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు– తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు– పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు. కాగా, 20న బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

## పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

**- కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్**

/హైదరాబాద్,మార్చి25: ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు.

## హోంశాఖ నా ఫేవరేట్: కోమటిరెడ్డి

/హైదరాబాద్,మార్చి25: మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నా... కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో ఆయన తన అభిప్రా యాన్ని వ్యక్త పరిచారు. భువనగిరి ఎంపీ బాధ్యతలు ఇస్తే.. సమర్థవంతంగా నిర్వహించానని గుర్తు చేశారు. తనకు హోంమంత్రి పదవి అంటే ఇష్టమన్నారు. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.. నిన్న ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉందన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దాదాపుగా ఖరారు అయింది. ఉగాది నాటికి విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నట్లు– సమాచారం. గత ఏడాదిన్నరగా విస్తరణకు సంబంధించి అనేక ఊహగానాలు వినిపించినప్పటికీ తాజాగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది.

## న్యాయవాది ఇజ్రాయెల్ హత్య కేసులో

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన .. ఇజ్రాయెల్ భార్య, ఇద్దరు పిల్లలతో చంపాపేట తూర్పు మారుతీనగర్‌లో ఉంటున్నారు. సమీపంలోని సంతోష్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఆయన కార్యాలయం ఉంది. అదే అపార్ట్‌మెంట్‌లో దస్తగిరి ఉండేవాడు. అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి భార్యతో దస్తగిరికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వాచ్‌మెన్.. తన కుటుంబాన్ని మరో ప్రాంతానికి మార్చాడు.ఇందుకు ఇజ్రాయెల్ కారణమనే అనుమానంతో ఆయనతో దస్తగిరి పలుమార్లు గొడవపడ్డాడు. సదరు మహిళ ఎక్కడుందో చెప్పాలని కార్యాలయం వద్దకు వెళ్లి హల్‌చల్ చేశాడు. దీంతో పోలీసులకు ఇజ్రాయెల్ మౌఖికంగా ఫిర్యాదు చేశారు. ఆగ్రహించిన దస్తగిరి.. తన ప్రియురాలి భర్తను, ఇజ్రాయెల్‌ను హతమార్చుతానంటూ బెదిరించాడు. 10 రోజులుగా న్యాయవాది కదలికలపై రెక్కీ నిర్వహించాడు. సోమవారం ఉదయం 8.40 గంటలకు ఇజ్రాయెల్ ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటికి వెళ్తుండగా మార్గంమధ్యలో అడ్డుకుని.. కత్తితో గొంతు కోశాడు. ఛాతీ భాగంలో కత్తితో దాడి చేశాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు.

## వరదముంపు, అగ్ని ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), హైడ్రా ప్రత్యేకంగా దృష్టి సారించాయి. వరద ముంపుతోపాటు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన హైడ్రా, జీహెచ్ఎంసీ కమిషనర్లు రంగనాథ్, ఇలంబర్తి.. వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాదాల నివారణపై సమీక్షించారు.అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖతో పాటు హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో వరద ముంపు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో మరో కమిటీ వేయాలని కమిషనర్లు నిర్ణయించారు. ఈ రెండు కమిటీలు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు.

## జూలైలో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానిక ఎన్నికలు ...!?

(మొదటి పేజీ తరువాయి)

మునిసిపాలిటీ ఎన్నికలు కూడా నిర్వహించవలసి ఉంది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు. నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. అందుకే జూలైలో జడ్పిటిసి ఎంపీటీసీల స్థానిక ఎన్నికలు నిర్వ హించాలని ప్రాథమికంగా ఆలోచిస్తుంది. మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ.. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు నాలుగు రకాల ఎన్నికలు జరపాలని ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ప్రధాని మోడీకి వినతి... అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణ యించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేశారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును సైతం కేంద్ర ప్రభుత్వానికి అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

**● లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం**

న్యూఢిల్లీ,మార్చి 25:'ఒకే దేశం–ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు– 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు– ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు– చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ–లో చేరుస్తున్నట్లు– లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు– చేశారు. కమిటీ– కాలపరిమితి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున




ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతో ఏర్పాటు– చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీ లో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ– కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ– చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ–సు ఇచ్చారన్నారు.

## ప్రజల సొమ్ముతో శీష్‌మహల్ కట్టుకున్నారు

**ఢిల్లీని లండన్‌గా మారుస్తానని ట్రాఫిక్ జామ్‌లకు నిలయంగా మార్చేశారు**

**ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలతో కలిసి అవినీతికి పాల్పడ్డారు**

**మేము మాత్రం కలిసి కట్టుగా దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నాం**

**బీజేపీ సర్కారు పేదల కోసం ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించేందుకు సిద్ధమవుతోంది'**

**ఢిల్లీ సీఎం రేఖా గుప్తా**

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. బీజేపీ సర్కారు రూ. లక్ష కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపక్ష పార్టీ ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజల డబ్బుతో ఆయన శీష్ మహల్ కట్టారంటూ ఆరోపించారు. "ఆప్ ప్రభుత్వం ప్రజల ధనాన్ని దోచుకుంది. సీఎం నివాసం మరమ్మతుల పేరిట కేజ్రీవాల్ రూ. 45 కోట్లు ఖర్చు చేశారు. ఢిల్లీని లండన్‌గా మారుస్తానని ట్రాఫిక్ జామ్‌లకు నిలయంగా మార్చేశారు. వారు చేపట్టిన ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేశారు. ఆప్– బీజేపీకి మధ్య చాలా తేడాలున్నాయి. మీరు (ఆప్‌ను ఉద్దేశిస్తూ) వాగ్దానాలు చేస్తారు. కానీ, మా ప్రభుత్వం వాటిని నేరవేరుస్తుంది. మీరు ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలతో కలిసి అవినీతికి పాల్పడ్డారు. మేము మాత్రం కలిసి కట్టుగా దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నాం. మీరు ప్రజల సొమ్ముతో శీష్ మహల్, బంగారు టాయిలెట్లు కట్టుకున్నారు. బీజేపీ సర్కారు పేదల కోసం ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించేందుకు సిద్ధమవుతోంది" అని సీఎం రేఖా గుప్తా పేర్కొన్నారు.ఢిల్లీని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం యోచిస్తోందని.. అందుకు ప్రణాళికలను రచిస్తోందని సీఎం తెలిపారు. ఇందుకు రూ. 177 కోట్లను కేటాయించామని వెల్లడించారు. "దీనిలో భాగంగా శీష్‌మహల్‌ను చూసేందుకు ప్రజలను అనుమతిస్తాం" అని రేఖా గుప్తా పేర్కొన్నారు. కాగా.. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను గద్దె దించి భాజపా అధికార పీఠాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు– సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ– ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు– కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి–టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు.

## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు

# ఫిరాయింపులపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** సుప్రీం కోర్టులో తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణ జరుగుతోంది. జస్టిస్ బీఆర్ గవాయ్, ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌ల తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై వాదనలు వింటోంది.ఇరుపక్షాల వాదనలతో.. మధ్యలో బెంచ్ జోక్యంతో.. హాట్ హాట్‌గా వాదనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఫిరాయింపులపై సర్వోన్నత న్యాయస్థానం సంచలన వ్యాఖ్యలు చేసింది.ఆయారాం, గయారాంలను నిరోధించేందుకే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ఉంది. అలాంటప్పుడు పార్టీ ఫిరాయింపుల విషయంలో ఏ నిర్ణయం అనేది తీసుకోకపోతే ఆ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడం కిందకే వస్తుంది. జస్టిస్ బీఆర్ గవాయ్, ఆగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనంబీఆర్ఎస్ వాదనలు2024 మార్చి 18న మొదట ఫిరాయింపులపై శాసనసభ స్పీకర్ ఫిర్యాదు చేశాం: : బీఆర్ఎస్ న్యాయవాది ఆర్యమా సుందరంమొదటి ఫిర్యాదు చేసినా నోటీసులు ఇవ్వలేదుహైకోర్టుకు వెళ్లేంత వరకు కూడా నోటీసులు ఇవ్వలేదురీజనబుల్ టైంలోనే చర్యలు తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంచ్ చెప్పిందిహైకోర్టు చెప్పినా ఎలాంటి చర్యలు లేవుదానం నాగేందర్‌పై ఫిర్యాదు చేసినా.. ఆయనకు నోటీసులు ఇవ్వలేదుదానం ఎంపీగా పోటీ చేసినా చర్యల్లేవ్‌కడియంకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ఉన్నా.. చర్యలు లేవ్అనర్హత పిటిషన్ విచారణపై షెడ్యూల్ చేయాలని.. హైకోర్టు నాలుగు వారాల ఇచ్చారుముగ్గురు ఎమ్మెల్యేలు ఒకేరకంగా సమాధానం ఇచ్చారుపార్టీ మారినవాళ్లు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశారుముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు ప్రచారం చేశారనోటీసులు ఇచ్చామని స్పీకర్ అంటున్నారు.. కానీ, ఆ కాపీలు మాకు అందజేయలేదుస్పీకర్ అధికారాలు సైతం న్యాయసమీక్ష పరిధిలోనే ఉంటాయిన్యాయ సమీక్షకు స్పీకర్ అతీతులు కాదుఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయంపై నిర్దిష్టమైన గడువు విధించాలికౌంటర్ దాఖలుకు మరింత సమయం కోరిన ప్రతివాదులుప్రతివాదులపై సుప్రీం కోర్టు ఆగ్రహంకాలయాపన చేసే విధానాలు మానుకోవాలిధర్మాసనం ఆగ్రహంఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడానికి ఇంకా ఎంత కాలం పడుతుంది?: ధర్మాసనంఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరించొద్దుఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదు వచ్చి ఎంతకాలమైంది: ధర్మాసనంరీజనబుల్ టైం అంటే గడువు ముగిసేవరకా?మొదటి ఫిర్యాదు చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా ఎంత టైం గడిచింది.నాలుగు వారాలైనా షెడ్యూల్ ఫిక్స్ చేయలేదా?అదృష్టవశాత్తూ ఎమ్మెల్యేలు 4 ఏళ్లు ఆగలేదు మూడు వారాల సమయం విషయంలో మాత్రం స్పీకర్ రీజనబుల్‌గా ఉన్నారుతెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి ఇచ్చిన తీర్పులో డివిజన్ బెంచ్ జోక్యం సరైందో కాదో చూస్తాం?స్పీకర్ తరఫున ముకుల్ రోహత్గీ వాదనలు..స్పీకర్ తరఫున కౌంటర్ దాఖలు చేసిన కార్యదర్శిస్పీకర్‌ను ఆదేశించే అధికారం న్యాయస్థానానికి ఉంటుందా?రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలా?ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు తామేం పార్టీ ఫిరాయించలేదంటూ అఫిడవిట్లలో పేర్కొన్నారు. తాజాగా.. పిటిషనర్ల ఉద్దేశాలను తప్పుబడుతూ స్పీకర్ తరఫున కౌంటర్‌ను అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేశారు.'రీజనబుల్ టైం అంటే గరిష్టంగా మూడు నెలలే అని అర్థం కాదు. ఒక్కో కేసు విచారణకు ఒక్కో రకమైన సమయం అవసరం. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. కానీ, స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే కోర్టుకు వెళ్లారు. స్పీకర్ ఈ అంశంపై నిర్ణయం తీసుకున్న తర్వాతే.. న్యాయపరమైన పరిష్కారం కోసం ప్రయత్నించాలి. అప్పటిదాకా న్యాయస్థానాల జోక్యం కుదరదు.. అనర్హత పిటిషన్ లను విచారించి నిర్ణయం తీసుకునే అధికారం కేవలం స్పీకర్ కే ఉంది. గత సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఇదే అంశాన్ని చెబుతున్నాయి. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే....పిటీషనర్లే దురుద్దేశపూర్వకంగా కోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదన్నది సరికాదని.. చట్ట ప్రకారమే నడుచుకుంటున్నామని.. కాబట్టి ఈ పిటిషన్లను డిస్మిస్ చేయాలి" అని కోరారు.కారు గుర్తుపై గెలిచి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు చేపట్టేలా స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ(%దీ=హా ్ఖుతీఎ%) జనవరిలో సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌లపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు అయ్యింది. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై రిట్ పిటిషన్ దాఖలైంది. వీటిపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపింది సుప్రీం కోర్టు(%హాబజూతీవఎవ జశీబతీ%). కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నేతలు ఈ పిటిషన్లు వేశారు. అయితే..పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించి నెలలు గడుస్తున్నా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఈ క్రమంలో.. గత విచారణ సందర్భంగా స్పీకర్, స్పీకర్ కార్యదర్శి, ప్రభుత్వం, ఎన్నికల సంఘం, 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. మార్చి 22వ తేదీలోపు దీనిపై రిప్లై ఇవ్వాలని ఆదేశించింది.కొద్దిరోజుల క్రితం మహిపాల్‌రెడ్డి, తాజాగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అఫిడవిట్‌లు దాఖలు చేశారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని, పార్టీ ఫిరాయింపు ఆరోపణల్లో వాస్తవం లేదని అందులో పేర్కొన్నారు. కేవలం ఎమ్మెల్యే హోదాలోనే సీఎంను కలిశామని తెలిపారు. అందువల్ల తమపై దాఖలైన కేసులను కొట్టివేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్‌కు తాము రాజీనామా చేయలేదని.. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ చేరలేదని.. మీడియాలో వచ్చిన వార్తలలో నిజం లేదని.. కాబట్టి ఈ అనర్హత పిటీషన్లకు విచారణ అర్హత లేదని వాటిల్లో పేర్కొన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఉన్న ఫొటోలు, పోస్టర్లను, తమ ఫొటోలతో కూడిన పార్టీ ఫ్లెక్సీల ఫొటోలనూ అఫిడవిట్‌లో జత చేశారు. తాజాగా.. సోమవారం(మార్చి 24) స్పీకర్ తరఫున అసెంబ్లీ కార్యదర్శి కూడా అఫిడవిట్ వేశారు.ఇప్పటికే ఈ కేసు విచారణలో సర్వోన్నత న్యా?యస్థానం ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ వస్తోంది. గతంలో తెలంగాణ స్పీకర్పై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తగినంత సమయం అంటే ఎంతో చెప్పాలని కోరింది. గత విచారణలో.. ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అనే తీరు సరికాదన్న పేర్కొంది.

# ప్రజల అసహనం పెరుగుతుంది.







### ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి - మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి.

**మిర్యాలగూడ 25 మార్చి,( న్యూస్ : 9 )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సిపిఎం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి సిపిఎం పార్టీ కార్యాలయం నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎమ్మార్వో హరిబాబు కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం వారు మీడియా ముఖంగా మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఇప్పటి వరకు రాష్ట్ర ప్రజలు చాలా ఓపికగా అమలు చేస్తారని ఎదురు చూడడం జరిగిందని ఇక ప్రజలలో అశాంతికి గురైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించడం జరిగింది. ప్రజల సంక్షేమం కొరకు ప్రజల పక్షాన పోరాటానికి తాము ఎల్లప్పుడూ అధికారం లేకపోయినా ప్రజల మధ్యనే ఉండి వారి న్యాయమైన హక్కులను పొందటానికి మా వంతుగా ప్రజా ఉద్యమాల ద్వారా న్యాయం చేసే వరకు విశ్రమించబోమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటుగా పట్టణ కార్యదర్శి,అధ్యక్షుడు, పార్టీ ముఖ్య శ్రేణి నాయకత్వం,అభిమానులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మిర్యాలగూడ కాంట్రాక్ట్ మున్సిపాలిటీ సిబ్బంది వేతనాలు మంజూరు చేయాలి

### ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ పార్క్ డిమాండ్.



**మిర్యాలగూడ 25 మార్చి,( న్యూస్ : 9 )** రెడ్ నోటీసు ఇవ్వకుండా నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉన్నతాధికారులు గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం కాల పరిధి వరకు కాంట్రాక్టు బేసిక్ సిబ్బంది 300 మందికి పైగా కార్మికులు ఉన్న మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీలో దాదాపుగా ఒక్కొక్కరికి 40 వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినారు కానీ గత సంవత్సరం నుండి విధులు నిర్వర్తిస్తున సంబంధిత సిబ్బందికి కార్యాలయ సిబ్బంది వేతనాలు మంజూరు చేయకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని దీని కారణంగా వారు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేస్తూ సంబంధిత ప్రజా ప్రతినిధులతో పాటుగా పట్టణ మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నిస్తూ వెంటనే ఈ అంశంపై సమాధానం చెప్పి వారికి పెండింగ్ లో ఉన్న వేతనాలను జారీ చేయాలని ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫార్క్ డిమాండ్ చేయడం జరిగింది.ఈ వేతనాలను జారీ చేయడంలో అలసత్వం వహిస్తే అవసరమైతే ప్రజా ఉద్యమాలకు దిగటానికి సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేస్తూ సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుపోవడానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.కూత వేటు దూరంలో ఉన్న నల్గొండ జిల్లా పరిధిలో మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పడ్డ హాలియా మున్సిపాలిటీకి ఈ కాంట్రాక్టు నిధులు ఎప్పుడో విడుదల చేయడం జరిగినది కానీ ఎప్పటినుండో మున్సిపాలిటీగా ఏర్పడిన మిర్యాలగూడకు సంబంధించిన సిబ్బందికి నిధులు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని కావున తక్షణమే ఈ అంశంపై స్థానిక శాసనసభ్యులు స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# బహుజన ముక్తి పార్టీ వేములపల్లి మండల అధ్యక్షుడిగా నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జరిగిరి అంజయ్య, కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య.



**మిర్యాలగూడ 25 మార్చి, ( న్యూస్ : 9 )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బహుజన ముక్తి పార్టీ కార్యాలయం నందు మంగళవారం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య,ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం నుండి నూతన సభ్యులుగా ఈ పార్టీలో చేరడం జరిగింది.అనంతరం చేరికైన వినుకొండ వెంకయ్యను వెంటనే మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేసి ప్రకటించడం జరిగింది. అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో పలు పార్టీలలో పనిచేశానని కానీ బహుజనుల పట్ల వారికి చిత్తశుద్ధి లేదని గమనించి బహుజనుల ప్రయోజనాల పట్ల చిత్తశుద్ధితో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వారి అభ్యున్నత కొరకు పాల్పడుతున్న బహుజన ముక్తి పార్టీని గుర్తించి ఈ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేయడం జరిగింది.పార్టీ అధిష్టానం నాపై పెట్టిన బాధ్యతలను తూచా తప్పకుండా బహుజనుల అభ్యున్నత కొరకు నిరంతరం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,రాష్ట్ర కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ,మహిళా విభాగం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన వెంకట నరసమ్మ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# విస్సన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పి4 గ్రామసభలు






**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జరిగిన పి4 గ్రామసభలో ఎంపీడీవో చిన్న రాట్నాలు మాట్లాడుతూ రానున్న (వేసవి) ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం త్రాగునీరు కొరత ఏ పంచాయతీలో ఉండకూడదని నిర్లక్ష్యనము చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు, ప్రజలకు అనుగుణంగా అవసరం ఉన్న చోట్ల మొబైల్ వాటర్ ట్యాంకులు ఉపయోగించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని అలాగే విస్సన్నపేట ఈవో హరికృష్ణ కుమార్,చాలా బాధ్యతా యువత తంగా బాగా పనిచేస్తున్నారని అభినందించినటం జరిగింది, పి4 గ్రామసభలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి మాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి సచివాలయ అధికారులే మీ మీ ఇళ్ల వద్దకు వచ్చి సర్వే చేస్తున్నారని సమస్యల గురించి అడిగి తెలుసుకొని పరిష్కారం చేయటం జరుగుతుందని మీరు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అధికారులు మీ ఇంటికి వచ్చి చేసే సర్వే యొక్క ఉద్దేశం గతంలో ఎలా ఉన్నారు ఇప్పుడు ఎలా ఉన్నారు స్థితి గతులు తెలుసుకోవటానికి మాత్రమే ఎంత అభివృద్ధి చెందారు అనేది వివరాలకోసం మాత్రమే తప్పా మాధ్యమాలలో వచ్చే అవాస్తావా ప్రచాలను నమ్మొద్దని సర్వే వలన మీకు వచ్చే పథకాలు పోతాయి అనే దుష్ప్రచారం నమ్మవద్దు అని తెలుపుతూ మీ పథకాలు ఏమి ఆగవు అని స్పష్టం చేసిన సర్పంచ్,అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తున్నది ప్రతి ఒక్కళ్ళు ఉన్నతమైన చదువులు చదివి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు, ముఖ్యముగా తల్లిదండ్రులను కోరేది ఒక్కటే మీ పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు మంచిగా చదివించండి అని తెలిపారు,కార్యక్రమంలో విస్సన్నపేట ఎంపీడీవో చిన్న రాట్నాలు,ఎంపీపీ పిల్లి మెర్సి వనజాక్షి రాజేష్ ,ఎంపీటీసీ గద్దల మల్లయ్య,పంచాయతీ ఏవో హరికృష్ణ కుమార్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాంకేతిక ఉద్యోగుల సంఘం హ్యాట్రిక్ సాధించిన వుల్లా శ్రీనివాస్



**వరంగల్,** కాకతీయ యూనివర్సిటీ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా హ్యాట్రిక్ సాధించిన డాక్టర్ వుల్లా శ్రీనివాస్ సేవలు అమోఘమని కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ పోడేటి శ్రీనివాస్, డాక్టర్ ఎన్.సుజాతలు అన్నారు .మంగళవారం కేయూ బయోటెక్నాలజీ విభాగంలో వర్సిటీ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా వరుసగా ఎన్నికైహ్యాట్రిక్ సాధించిన డాక్టర్ వుల్లా శ్రీనివాస్ కు పుష్పగుచ్ఛం, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ పోడేటి శ్రీనివాస్, డాక్టర్ ఎన్. సుజాతలు మాట్లాడారు. కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీగా, ఆల్ ఇండియా వర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమ కోసం పాటుపడుతున్న డాక్టర్ వుల్లా శ్రీనివాస్ కృషిని కొనియాడారు. భవిష్యత్లోనూ వర్సిటీతో పాటు ఇతర వర్గాల ఉద్యోగులు, ప్రజల సంక్షేమం కోసం వుల్లా శ్రీనివాస్ పాటుపడదుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేయూ ఇంజనీరింగ్ కళాశాల సూపరింటెండెంట్ బోల్సేపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్ , బొక్క మొగిలి, గాదె సుమన్, మహర్షి, ఇంద విజయరావు, శోభన్ బాబు, మంద శ్యాం, రణధీర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్‌కేయూకోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల

# ఓయూలో ఆంక్షలపై చర్చించండి.. బీఆర్ఎస్ వాయిదా తీర్మానం



From
Sri K.Taraka Rama Rao M.L.A.
Constituency Sircilla

Sri T. Harish Rao MLA
Sri Kaleru Venkatesh MLA
Sri K.P. Vivekanand MLA
Sri Palla Rajeshwar Reddy MLA
Sri Anil Kumar Jadav MLA
Sri Vijeyudu MLA

To
The Secretary,
Telangana Legislative Assembly,
Hyderabad.

Sir,

I hereby give notice of my intention to ask for leave to move a motion for the adjournment of the Business of the Assembly under Rule 63 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly for the purpose of discussion on a definite matter of urgent public importance, namely:-



**హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ (%దీ=హా%) వాయిదా తీర్మానం ఇచ్చింది. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. దీనిపై శాసనసభలో చర్చించాలని ప్రతిపాదించింది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శికి వాయిదా తీర్మానం అందించింది.ఉస్మానియా వర్సిటీపై ఉక్కుపాదం..ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోరాటాలకు ఊపిరిలూదిన విద్యార్థిలోకంపై కక్షగట్టింది. ఏకంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆందోళనలపై ఈ నెల 15న నిషేధం విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనూ ఓయూ విద్యార్థి ఉద్యమంపై ఎలాంటి నిషేధాజ్ఞలు విధించలేదు. కానీ, నేడు 'ప్రతికూల ప్రభావం' అంటూ సాకుగా చూపి రేవంత్ సర్కారు అణచివేత చర్యలకు దిగింది. వర్సిటీలో అన్నిరకాల ధర్నాలు, నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ శనివారం ఓయూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత ఉస్మానియాపై ఇలాంటి నిషేధాజ్ఞలు విధించడం విపరిణామమే. వర్సిటీ అధికారుల ఈ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నేతలు, ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ (%దీ=హా%) వాయిదా తీర్మానం ఇచ్చింది. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. దీనిపై శాసనసభలో చర్చించాలని ప్రతిపాదించింది.విద్యావేత్తలు మండిపడుతున్నారు.ప్రతికూల ప్రభావం సాకుగా చూపిఉస్మానియా యూనివర్సిటీ, దాని విభాగాలు, కళాశాలలు, కేంద్రాలు, పరిపాలనా భవనాల్లో ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిషేధిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి ఈ సర్క్యులర్ జారీచేశారు. నిరసనలు యూనివర్సిటీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు పరిపాలన, విద్యా పురోగతిని జాప్యంచేసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భద్రతా సమస్యలు సైతం తలెత్తాయని తెలిపారు. వర్సిటీ భవనాల్లోకి నిర్వహించకుండా నిరోధించడం, వర్సిటీ ఉద్యోగులు, అధికారులపై అభ్యంతరకరమైన భాషను వినియోగిస్తూ దూషించడాన్ని సంపూర్ణంగా నిషేధించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఏదైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.ఆది నుంచీ ఉద్యమాల కేంద్రంగా..ఉస్మానియా యూనివర్సిటీ ప్రారంభమైన నాటి నుంచి సమర్థమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ వచ్చింది. వందేమాతరం ఉద్యమంతోపాటు అనేక సామాజిక, రాజకీయ, ప్రజా ఉద్యమాలకు ఈ వర్సిటీ వేదికగా నిలిచింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి సైతం గుండెకాయగా నిలిచింది. అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి, స్వేచ్ఛను దెబ్బ తీయలేదు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు వర్సిటీ గొంతు నొక్కే కుట్రలకు తెరలేపింది.

# మెగా డీఎస్సీపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన

**అమరావతి,మార్చి25:** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. నోటిఫికేషన్ అనంతరం వెనువెంటనే భర్తీ ప్రక్రియ చేపట్టి.. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో వైసీపీ పాలనకు విసిగెత్తిన ప్రజలు మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలందరికీ అందాలని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభించి, రూ.15 వేల చొప్పున కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని స్పష్టం చేశారు.

## నేను చచ్చిపోతే.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే



**హైదరాబాద్ :**తెలంగాణ అసెంబ్లీలో మంగళవారం సంచలన ఘటన చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పలు ఆర్థిక పద్దులపై సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌ను దేవుడితో పోల్చారు. ఆయన తనకు దేవుడితో సమానమని.. ఇప్పటికి మూడు సార్లు తాను ఎమ్మెల్యే అయ్యానంటే.. ఆయనే కారణమని వ్యాఖ్యానించారు.కాని, కొందరు ఆయనను దూషిస్తున్నారని..ఇది సరికాదని ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తాను కేసీఆర్ హయాంలో నాలుగు సంవత్సరాలు మిషన్ భగీరథ కు చైర్మన్‌గా పనిచేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఐదేళ్లు మంత్రిగా కూడా పనిచేశానన్నారు. ఇంత అవకాశం తనకు కేసీఆర్ వల్లే లభించిందని అన్నారు. మూడు సార్లుగా తనను తన నియోజకవర్గం ప్రజలు గెలిపిస్తున్నారని అన్నారు. వారికి తాను చేయాల్సినంత మేరకు పనిచేశానని చెప్పారు.ఈ సందర్భంగా ఒకింత భావోద్వేగానికి గురైన ప్రశాంత్ రెడ్డి.. నేను చేయాల్సినంత చేశాను. ఈ క్షణం ఇక్కడే నేను చచ్చిపోయినా.. నాకు ఇబ్బంది లేదు. నా మృతదేహంపై జాతీయ జెండా కప్పుతారు. ఇంతకంటే నాకేం కావాలి? ఎవరికి మాత్రం ఇలా లభిస్తుంది? అని వ్యాఖ్యానించారు. దీంతో సభలో ఒక్కసా రిగా స్తబ్దత ఏర్పడింది. అప్పటి వరకు ముచ్చట్లాడుతున్న వారు కూడా.. ప్రశాంత్ రెడ్డి వైపు తీక్షణంగా చూశారు. ఈ సమయంలో స్పీకర్ ప్రసాదరావు ఓదార్చి.. ఆయనను ఊరడించారు. అయితే.. మాత్రం తెలియాల్సి ఉంది.

## ఎక్కువ సేపు కూర్చుని పని చేస్తున్నారా అయితే కొత్త సమస్యను తెచ్చుకున్నట్టే



**హైదరాబాద్ :**మారుతున్న లైఫ్ స్టైల్ లో ప్రతి ఒక్కరికీ గంటల తరబడి కూర్చుని పనిచేయడం ఇప్పుడు చాలా కామనైపోయింది. ఆఫీస్ లో అయినా, ఇంట్లో అయినా కనీసం 6 నుంచి 8 గంటలు కూర్చుని పనిచేయాల్సి వస్తుంది. ఇలా ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం వల్ల శరీరానికి ఎంతో ప్రమాదమని చెప్తున్నాయి ఆరోగ్య పరిశోధనలు.రోజుకి 6 గంటలకు పైగా కూర్చుని పని చేసే వ్యక్తులకు ఊబకాయంతో పాటూ నాడీ వ్యవస్థదెబ్బ దెబ్బతిని వెన్ను నొప్పి ఎక్కువవుతుందని గతంలో ఎన్నో ఆరోగ్య పరిశోధనలు, అధ్యయనాలు తెలిపాయి. ఎక్కువసేపు కూర్చుని వర్క్ చేయడం వల్ల ఇప్పుడు మరో సమస్య కూడా వాటిల్లే అవకాశమున్నట్టు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో తేలింది.అదే ఫ్యాటీ లివర్ సమస్య. రోజులో ఎక్కువ సేపు కూర్చునే ఉండటం వల్ల శరీరం పెద్దగా శ్రమ పడదు. దీంతో ఫ్యాటీలివర్ సమస్య బారిన పడే అవకాశముంటుందని పరిశోధనలో తేలింది.


ఐటీ ఎంప్లాయిస్ ఎక్కువగా కూర్చునే వర్క్ చేస్తుండటంతో వారిలో ఎక్కువమంది ఈ సమస్యతో బాధ పడుతున్నట్టు హెచ్‌సీయూ తెలిపింది.దీన్ని నివారించుకోవడానికి ప్రతి అరగంటకు ఓసారి బ్రేక్ తీసుకుంటూ కనీసం రెండు మూడు నిమిషాలు నడవడం లాంటివి చేస్తే మంచిది. వర్క్ ప్లేస్ లో లిఫ్ట్ కు బదులు మెట్లను ఎంచుకోవడం, ఆఫీసులో, ఇంట్లో కావాలని కొన్ని పనులను నడుస్తూ చేసుకోవడం లాంటివి చేయాలి. వీటితో పాటూ ప్రతీరోజూ కనీసం 30 నిమిషాల పాటూ వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి మంచిది.

## హైదరాబాద్ లో ఇళ్ల అమ్మకాల్లో 19 శాతం తగ్గుదల



**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోయిందని, ఇళ్లు, స్థలాల రేట్లు తగ్గాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ వంటి కారణాల నేపథ్యంలో హౌసింగ్ మార్కెట్ పడిపోయిందని వారు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలకు ఊతమిచ్చేలా డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ ఈక్విటీ నివేదిక వెల్లడించింది. 2025 మొదటి త్రైమాసికంలో హైదరాబాద్ లో హౌసింగ్ మార్కెట్ లో 19 శాతం క్షీణత ఉందని తెలిపింది.2025 మొదటి త్రైమాసికంలో దేశవ్యాప్తంగా చాలా ప్రధాన నగరాల్లో గృహ మార్కెట్ పడిపోయిందని, టాప్ 9 నగరాల్లో అమ్మకాలు 23% తగ్గాయని వెల్లడించింది. గత రెండు త్రైమాసికాల్లో కూడా ఇలాగే క్షీణత ఉందని, వరుసగా మూడో త్రైమాసికంలో విపరీతమైన క్షీణత ఉందని వెల్లడైంది. అయితే, ఢిల్లీ, ఎన్సీఆర్, బెంగళూరు వంటి ప్రధాన నగరాలలోని అమ్మకాలలో 10% పెరుగుదల నమోదైందని తెలిపింది. ఈ క్రమంలోనే బెంగళూరు కొత్త వెంచర్ ల లాంచ్‌లలో 17% పెరుగుదల ఉందని చెప్పింది.ఇంటి ధరలు నిరంతరం పెరుగుతున్నాయని, భౌగోళిక, రాజకీయ మరియు ఆర్థిక ఆందోళనల మధ్య పెట్టుబడిదారుల జాగ్రత్త వల్లే ఇళ్ల అమ్మకాల్లో తగ్గుదల ఉందని తెలిపింది. ఇళ్ల అమ్మకాల్లో అత్యధికంగా ఢిల్లీలో 38 శాతం తగ్గుదల ఉండగా పుణెలో 24 శాతం, హైదరాబాద్ లో 19 శాతం, ముంబైలో 10 శాతం తగ్గుదల ఉంది. ఇక, కోల్ కతాలో 4 శాతం, చెన్నైలో 5 శాతం, బెంగళూరులో 10 శాతం అమ్మకాల్లో మెరుగుదల ఉంది.

## భార్య స్వేచ్ఛను నియంత్రించే హక్కు భర్తకు లేదు



**మిర్జాపూర్ :**పెళ్లి చేసుకున్నంత మాత్రాన భార్య స్వేచ్ఛను, గోప్యత హక్కును నియంత్రించే హక్కు భర్తకు లేదు, ఉండదని అలహాబాదు హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పెళ్లి అయ్యాక భార్య స్వేచ్ఛ, గోప్యత హక్కు తగ్గదని కోర్టు చెప్పింది. భార్యతో సన్నిహితంగా ఉన్న వీడియోను ఫేస్‌బుక్‌లో భర్త అప్‌లోడ్ చేసిన కేసులో అలహాబాదు హైకోర్టు ఈ తీర్పుని ఇచ్చింది.ఉత్తరప్రదేశ్ లోని మిర్జాపూర్ కు చెందిన ఓ మహిళ భర్త ప్రద్యుమ్ పై ఐటీ చట్టంలోని సెక్షన్ 67 కింద కేసు పెట్టింది. ఇద్దరూ చనువుగా ఉన్నప్పుడు తన పర్మిషన్ లేకుండా వీడియోను తీసి తన భర్త ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటూ ఆ వీడియోను తన చుట్టాలకు, గ్రామస్థులకు షేర్ చేశాడని భర్తపై క్రిమినల్ కేసు పెట్టింది.దీంతో ప్రద్యుమ్ భార్య తనపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ హై కోర్టుని ఆశ్రయించాడు. వారిద్దరూ చట్టబద్ధంగా పెళ్లి చేసుకున్నారు కాబట్టి ఇది నేరం కాదని, రాజీకి ఛాన్స్ ఉందని పిటిషనర్ తరుపు లాయర్ వాదించగా, భర్త అయినంత మాత్రాన భార్య పర్మిషన్ లేకుండా అలాంటి వీడియోలు తీసి షేర్ చేసే హక్కు అతనికి ఉండదని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అన్నారు.

ఇరువురి వాదనలు విన్న జస్టిస్ వినోద్ దివాకర్, భార్య ఫ్రీడమ్‌ను లాక్కునే హక్కు భర్తకు వివాహం ఇవ్వదని తేల్చి చెప్పారు. మహిళకు తన శరీరంపై పూర్తి హక్కు ఉంటుందని, దాన్ని భర్త గౌరవించాలని, వ్యక్తిగత వీడియోలను షేర్ చేయడం ద్వారా వైవాహిక బంధంలోని నమ్మకాన్ని ప్రద్యుమ్ ఉల్లంఘించాడని కోర్టు తెలిపింది. పెళ్లైనప్పటికీ భార్యకు స్వేచ్ఛ ఉంటుందని, భర్తగా ఆమె గోప్యతను కాపాడటం ఆయన బాధ్యతే మాత్రమే కాదని, నైతిక అవసరం కూడా అని అలహాబాదు హై కోర్టు స్పష్టం చేసింది.

# తెలంగాణ కేబినెట్ పునర్వ్యస్థీకరణ : కొత్త మంత్రుల సందడి

**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అంతటా ఒకటే చర్చ.. మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది నెలలకే మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకోబోతున్నాయనే వార్తలు జోరందుకున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అధిష్టానం నుంచి ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్టు సమాచారం. అధిష్టానం గ్రీన్ సిగ్నల్ రావడంతో త్వరలోనే నూతన మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలుస్తోంది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే జీ వివేక్ వెంకటస్వామి సహా మరో ఇద్దరికి ఈసారి కేబినెట్‌లో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని సమాచారం. ఈ వార్తలు బయటకు రావడంతోనే వారి అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. వారికి ముందస్తు శుభాకాంక్షలు, అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.శాసనసభ సమావేశాల్లోనూ ఈ సందడి స్పష్టంగా కనిపిస్తోంది. పదవి చేపట్టకముందే పలువురు ఎమ్మెల్యేలు వీరిని 'మంత్రి గారు' అంటూ సంబోధిస్తుండటం విశేషం. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.– హోం



మంత్రి పదవిపై కోమటిరెడ్డి మనసులోని మాట!మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మనసులోని మాటను బయటపెట్టారు. తనకు మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా తనకు హోం మంత్రి పదవి అంటే ప్రత్యేకమైన ఇష్టమని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నాకు మంత్రి వస్తుందని ఆశిస్తున్నా. మంత్రుల ఎంపిక వారి సామర్థ్యాన్ని బట్టి ఉండాలి. గతంలో భువనగిరి ఎంపీగా నా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాను. నాకు హోం మంత్రి అంటే చాలా ఇష్టం. అయితే, ఏ పదవి ఇచ్చినా సరే ప్రజల పక్షాన నిలబడి సమర్థవంతంగా పనిచేస్తాను. ఇప్పటివరకు ఢిల్లీ నుంచి నాకు ఎలాంటి ఫోన్ రాలేదు" అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలు ఆయన అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి.– మాజీ మంత్రి మల్లన్న పలకరింపు.. మంత్రి వివేక్‌కు ఖాయమైనట్టేనా?మరోవైపు తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ జరగనుందనే వార్తల నేపథ్యంలో అసెంబ్లీ లాబీలో జరిగిన ఒక ఆసక్తికర సంభాషణ అందరి దృష్టిని ఆకర్షించింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి.. వివేక్‌ను ఉద్దేశించి "నమస్తే మంత్రి" అంటూ పలకరించారు. దీనికి వివేక్ స్పందిస్తూ "థ్యాంక్స్ మల్లన్న" అని బదులిచ్చారు. వీరి మధ్య జరిగిన ఈ సంభాషణతో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఖాయమైపోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఒక సీనియర్ ఎమ్మెల్యే స్వయంగా మంత్రి అని సంబోధించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది.మొత్తానికి తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ వార్తలు పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హోం మంత్రి పదవిపై తనకున్న ఆసక్తిని వ్యక్తం చేయగా, వివేక్ వెంకటస్వామిని మల్లారెడ్డి మంత్రి అని సంబోధించడం ఈ పరిణామాలకు మరింత ఆజ్యం పోసింది. మరి కొద్ది గంటల్లోనే అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అప్పటివరకు ఈ ఊహాగానాలు, సందడి కొనసాగే అవకాశం ఉంది. కొత్త మంత్రులు ఎవరెవరు కానున్నారో, వారికి ఏయే శాఖలు దక్కనున్నాయో వేచి చూడాలి.

# 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు : మంత్రి లోకేష్ దిశానిర్దేశం

**అమరావతి:**రాష్ట్రంలో రానున్న 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల ఉపసంఘం రెండవ సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.



సమావేశంలో భాగంగా అధికారులు ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన పురోగతి, అలాగే వివిధ ఒప్పందాల (ఎంవోయూ) స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా దాదాపు రూ. 8,73,220 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని, దీని ద్వారా సుమారు 5,27,824 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు తెలిపారు.మంత్రుల ఉపసంఘం ఛైర్మన్ హోదాలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా సమర్థవంతమైన పెట్టుబడుల ట్రాకింగ్ పోర్టల్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్లో భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

పెట్టుబడులు పెట్టడానికి ఆటంకంగా ఉన్న విధానాలను సంస్కరిస్తామని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించే విధంగా ప్రతి విధానంలోనూ సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయంగా, జాతీయంగా ఉన్న పెద్ద కంపెనీలన్నింటినీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన సంస్థలు మరింతగా విస్తరించేలా వారిలో విశ్వాసం నింపాలని, వారికి అందించాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలను సకాలంలో అందజేయాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని మంత్రి లోకేష్ తెలిపారు. వారికి అవసరమైన భూ కేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని గుర్తించిన ప్రభుత్వం, వాటిని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని ఆయన వెల్లడించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడానికి ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించాలని ఆయన సూచిం చారు.రాష్ట్రంలోని పోర్టుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, పర్యాటక రంగంలో పెట్టుబ డులను ఆకర్షించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి లోకేష్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా, మైనింగ్ రంగంలో కూడా విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంపైనా దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎంఎస్ఎమ్ఈ మరియు సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఎన్.యువరాజ్, కాటమనేని భాస్కర్, ప్రవీణ్ కుమార్, సాయికాంత్ వర్మ, ఎమ్. అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం అడ్డా ఎవరిది...వర్మ సరికొత్త వ్యూహం

**పిఠాపురం:**పిఠాపురం జనసేన అడ్డా అని ఇటీవల కాలంలో జనసేన నేతలు సగర్వంగా ప్రకటించారు. పవన్ కి ఈ నియోజకవర్గం శాశ్వతం అన్నట్లుగానే వారి మాటలు ఉన్నాయి. నిజానికి 2024 ఎన్నికల్లో చివరి సమయంలో పవన్ పిఠాపురాన్ని ఎంచుకున్నారు. ఒక్క చాన్సే కదా అనుకుని టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే అయిన ఎస్వీఎస్ ఎన్ వర్మ ఆయనకు మద్దతుగా నిలిచారు. ఇండిపెండెంట్ గా గెలవగలిగే బలం వర్మకు ఉందని 2014 ఎన్నికలు నిరూపించాయి.కానీ పొత్తు ధర్మం టీడీపీ అంటే విధేయత చంద్రబాబు లోకేష్ పట్ల ఉన్న అభిమానం వంటి వాటికి కట్టుబడి వర్మ జనసేన విజయానికి మనస్ఫూర్తిగా సహకరించారు అని ఆయన అనుచరులు అంటున్నారు. అయితే పిఠాపురంలో పవన్ గెలిచాక రాజకీయ లెక్కలు మారిపోయాయి. అక్కడ బలంగా ఉన్న టీడీపీకి వర్మకు కూడా ఒక్కసారిగా ప్రాధాన్యత తగ్గిపోయింది. ఆఖరుకు వర్మ ఖర్మ అన్నట్లుగా ప్రాసలు సైతం జోడిస్తూ సెటైర్లు వేసే సీన్ కి వచ్చారు.



దాంతో వర్మ నుంచి గట్టిగానే రియాక్షన్ వస్తోంది. ఆయన తాను చంద్రబాబుని లోకేష్ బాబుని నమ్ముకున్నానని అంటున్నారు. ఈ ఇద్దరూ ఎక్కడా తనకు అన్యాయం చేయరని నమ్మకం ఉందని కూడా చెబుతున్నారు. అంతే కాదు పిఠాపురం అడ్డా అన్న మాటలకు ఆయన కౌంటర్లు ఇస్తున్నారు. తాను పిఠాపురంలో పుట్టానని ఇక్కడే పెరిగాను అని ఇక్కడే తన జీవితం మొత్తం ఉందని ఆయన జనాలకు వివరిస్తున్నట్లుగా ఎవరికి కౌంటర్ తగలాలో వారికే తగిలేలా జవాబు ఇస్తున్నారుఇక వర్మ అయితే ఎక్కడా తగ్గేది లేదు అనే చెబుతున్నారు. పొత్తులో భాగంగా సీటుని వదులుకున్న వర్మ తనకు ఏ రకమైన పదవి ఈ ఏడాది కాలంలో దక్కకపోవడంతో ఒకింత అసంతృప్తి చెందినా కూడా జనంలోనే ఏదైనా అన్నట్లుగా తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. ఆ విధంగా పిఠాపురంలో తన పలుకుబడిని కాపాడుకోవడమే కాకుండా తానేంటో మరోసారి కళ్ళకు కట్టినట్లుగా రుజువు చేయబోతున్నారు.కార్యకర్తే అధినేత పేరుతో జనంలోకి వస్తున్నాను అని ఆయన తాజాగా చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. తాను ఈ నినాదంతో ప్రజల్లోకి తిరుగుతాను అని వర్మ స్పష్టం చేశారు. ఇక వర్మ ఇపుడు జనంలోకి వచ్చేశారు. ఆయన ప్రజలలో కలియతిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.ఆయన మాజీ ఎమ్మెల్యే కాబట్టి ఆయనకు అన్ని విషయాల మీద పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. దాంతో జనంలోకి సులువుగానే వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఉప్పాడ గ్రామంలో పర్యటించారు. అక్కడ మత్స్యకార గ్రామాలలో ఆయన తిరిగారు. వారికి ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తామని హామీ సైతం ఇచ్చారు. మరో వైపు చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన అధికారికంగా హామీలు ఇవ్వాల్సి ఉంది. కామీ మాజీ ఎమ్మెల్యేగా వర్మ హామీలు ఇస్తున్నారు. ఒక విధంగా చూస్తే తాను ఒక అధికారిక కేంద్రంగా మారుతున్నారని అంటున్నారు.దీని వల్ల టీడీపీ క్యాడర్ కి జోష్ తేవడమే కాకుండా జనంలో తాను తన పలుకుబడి ఎక్కడా తగ్గిపోలేదని చెప్పుకునే వ్యూహం ఇదని అంటున్నారు. మరి జనసేన వర్మ దూకుడుని చూస్తూ ఊరుకుంటుందా అన్నది ఒక ప్రశ్న అయితే వర్మ ఈ విధంగా ఒక ప్రోగ్రాం ని తన సొంత నియోజకవర్గంలో లాంచ్ చేసి పర్యటిస్తూంటే టీడీపీ పెద్దలు ఎలా రియాక్టు అవుతారు అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం.

# మోడీ ముందు ఎంపీలతో పరేడ్ అంటున్న స్టాలిన్



**తమిళనాడు:** తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ పట్టు వదలని విక్రమార్కుడి గా కనిపిస్తున్నారు. ఆయన డీలిమిటేషన్ వ్యవహారంలో ఎక్కడా తగ్గడం లేదు. గత కొంతకాలంగా ఆయన ఇదే ఇష్యూ మీద సీరియస్ గానే పోరాటం చేస్తూ వస్తున్నారుతాజాగా దక్షిణాదికి చెందిన సీఎంలు కీలక రాజకీయ పార్టీల నేతలతో ఆయన అతి ముఖ్య సమావేశం పెట్టి సౌత్ వార్ కి తెర తీశారు. డీలిమిటేషన్ వ్యవహారంలో సౌత్ అంతా ఒక్కటే అని కేంద్రానికి నిరూపించారు. ఇపుడు చూస్తే ఆయన మరో వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. అదేంటి అంటే డీలిమిటేషన్ వల్ల తమిళనాడుకు దక్షిణాదికి ఎంత నష్టమో నేరుగా ప్రధాని నరేంద్రమోడీకే వివరించబోతున్నారు. అందుకోసం ఆయన తమిళనాడుకు చెందిన 39 మంది ఎంపీలతో ప్రధానిని కలవబోతున్నారు. ఈ విషయం స్వయంగా స్టాలిన్ మీడియాకు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీతో తొందరలోనే తామంతా కలవబోతున్నామని అన్నారు. ఇటీవల ముగిసిన అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి అందచేస్తామని చెప్పారు. తమ బాధలను ప్రధానికి చెబుతామని అన్నారు. డీలిమిటేషన్ తో తమకు తీరని నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అందువల్ల తమ పోరాటం ఎక్కడా ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరులో తామే కచ్చితంగా విజయం సాధిస్తామని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే స్టాలిన్ తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలతో ప్రధానిని కలవాలనుకోవడం రాజకీయంగా అతి పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది. ఒక దక్షిణాది రాష్ట్రం నుంచి డీలిమిటేషన్ ఇష్యూ మీద ఇంత పెద్ద ఎత్తున ఎంపీలు కలిస్తే అది జాతీయ స్థాయిలోనూ చర్చగా మారుతుంది. అంతే కాదు కేంద్రం ఆలోచనలోనూ మార్పు రావచ్చు అని అంటున్నారు. బీజేపీకి ఈ రోజున దక్షిణాది మీద ఫోకస్ ఉంది. ఈ కీలక సమయంలో అనుకూల వాతావరణాన్ని పాడుచేసుకోదని అంటున్నారు. దాంతోనే స్టాలిన్ కూడా ప్రధానిని కలసి సమస్యలు చెబితే అంతా సానుకూలం అవుతుందని ధీమాగా ఉన్నారు. అయితే అంతా బాగానే ఉన్నా స్టాలిన్ 39 మంది ఎంపీలతో వస్తాను అంటే ప్రధాని ఆఫీసు అపాయింట్మెంట్ ఇస్తుందా అన్నది. ఒకవేళ ఇస్తే ఒక రకంగా ఇవ్వకపోతే మరో రకంగా రాజకీయం ఉండొచ్చు. సో బీజేపీ పెద్దలకు చిక్కులలో పడేసేలా స్టాలిన్ వ్యూహం ఉందని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# వైసీపీలో విభీషణులు వీరి లెక్కేవేరు

**గుంటూరు:**రాక్షస కూటమిలో ఉండి కూడా.. న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన వాడిగా పేరొందాడు. రామాయణంలో పెద్ద ప్రత్యేక పాత్ర లేకపోయినా.. సీతమ్మను చెరబట్టిన రావణాసురుడి సోదరుడిగా ఉండలేనన్న ఒకే ఒక్క మాటతో బయటకు వచ్చి.. అంతకుమించిన గుర్తింపు పొందాడు విభీషణుడు. ఇలాంటి విభీషణులు రాజకీయాల్లోనూ ఉన్నారు. అయితే.. వారు... నాటి విభీషణుడి మాదిరిగా ధైర్యం చేయలేరు.. పార్టీని వదల్లేరు అంతే తేడా. కానీ, ఫక్తు.. సొంత పార్టీలోనే ఉన్నా.. తప్పును తప్పని చెప్పడంలో మాత్రం విభీషణుడికి ఏమాత్రం తక్కువ కాదు. ఇలాంటివారు వైసీపీలో పదుల సంఖ్యలో ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. టీడీపీ నాయకులు ఆరోపిస్తు న్నట్టు వైసీపీ అరాచక పార్టీ అయితే.. ఆ పార్టీలో ఉన్న కొందరు నాయకులు నిజంగానే విభీషణులు. వీరిపై అవినీతి మరకలు లేవు. అక్రమాల మచ్చలు కూడా లేవు. ఆశ్చర్యం కాదు నిజమే! అంతేకాదు.. వైసీపీ అధినేత జగన్, ఆయన సోదరికి మధ్య ఏర్పడిన ఆస్తుల వివాదంపైనా వీరు సమయస్ఫూర్తిని ప్రదర్శించి తమ అధినేత ఇష్టానికి వ్యతిరేకమే అయినా.. ఆడపడుచు కన్నీరు ఇంటికి మంచిది కాద వ్యాఖ్యానిం చారు. చంద్రబాబు సతీమణిని అసెంబ్లీలో



వివాదస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు.. కూడా వీరు.. తప్పని ముక్తకంఠంతో చెప్పారు. (అయితే.. ఇది అంతర్గత సమావేశంలోనే). అంతేకాదు.. కూటమి సర్కారుపై విమర్శలు చేయాలని.. చంద్రబాబును తిట్టాలని అన్నప్పుడు కూడా.. వైసీపీలో ఉన్న కొద్ది మంది విభీషణుల వంటి నాయకులు.. ఆ పని చేయలేదు. సమయం-సందర్భం చూసుకుని ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. ఇక, ఒకానొక దశలో సోషల్ మీడియాలో టీడీపీపై విమర్శలు వెల్లువెత్తేలా చేసిన సమయంలోనూ ఈ నాయకులు పెదవి విప్పలేదు.. పరుషంగా ఒక్క మాట కూడా సోషల్ మీడియాలో పెట్టలేదు. పైగా అంత ర్గత సమావేశాల్లో వైసీపీ సోషల్ మీడియా విభాగం చేస్తున్న సరికాదని సూచించిన వారే ఉన్నారు. ఇలాంటి వైసీపీ విభీష ణులు చాలా మంది ఉన్నా.. ఎన్నడూ పార్టీ మారాలని కానీ.. పార్టీ అధినేతను వదిలేయాలని కానీ ప్రయత్నించకపోవడం గమనార్హం. అలాంటి వారే.. అనంతపురం జిల్లా కు చెందిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కడప జిల్లాకు చెందిన రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన శశిధర్, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి మేరుగ నాగార్జున, విశాఖ జిల్లాకు చెందిన గాజువాక మాజీ ఎమ్మెల్యే .. తిప్పల నాగిరెడ్డి.. ఇలా చాలా మంది ఉన్నారు. వీరిపై ఎలాంటి మచ్చలు, మరకలు లేకపోవడం గమనార్హం. కొసమెరుపు: ఇంత మంచి వారే అయినా.. వైసీపీలో విభీషణ పాత్ర పోషిస్తున్నా.. అధినేత మాత్రం వీరిని పట్టించుకోకపోవడం.. గమనార్హం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. బూతుల నాయకులను ప్రోత్సహించే బదులు ఈ విభీషణుల వంటి నాయకులకు కీలక బాధ్యతలు అప్పగిస్తే.. పార్టీ పుంజుకునే అవకాశం చేస్తున్నారు.

# పల్నాటి యుద్ధం: లావు వర్సెస్ విడదల



**చిలకలూరిపేట:**పల్నాటి పౌరుషం.. గురించి అందరికీ తెలిసిందే. ఆ గడ్డ నీరే అలాంటిదని అంటారు. గతంలో బ్రహ్మనాయుడు, నాగమ్మల మధ్య ఈ పౌరుషమే రాజకీయంగా మారి.. పల్నాటి యుద్ధానికి దారి తీసింది. ఇప్పుడు కూడా అదే తరహా యుద్ధానికి తెరదీసినట్టు తెలుస్తోంది. ప్రస్తుత నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి, చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే విడదల రజనీ వ్యవహారం కూడా రాజకీయంగా అనేక మలుపులు తిరుగుతోంది. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు సంధించుకుంటున్నారు. ఇది ఎంత దూరం వెళ్తుందనేది చూడాలి. పల్నాడులో స్టోన్ క్రషర్ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. వైసీపీ హయాంలో బాలాజీ స్టోన్ క్రషర్ సంస్థ యజమానిని బెదిరించి అతని నుంచి రూ.2 కోట్లనుఅప్పటి మంత్రిగా ఉన్న విడుదల రజనీ తీసుకున్నారన్నది ప్రధాన అభియోగం. దీనికి అప్పటి పోలీసు ఉన్నతాధికారిగా వ్యవహరించిన ఐపీఎస్ జాషువా సహకరించారని.. బెదిరించి సొమ్ములు వసూలు చేశారన్న వాదన కూడా ఉంది. ఇక, రజనీ మరుదులు ఈ వ్యవహారంలో కీలక రోల్ పోషించారన్నది పోలీసుల వాదన. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఎక్కడి దాకాఅయితే.. ఇదంతా ఎంపీ లావు చేయిస్తున్న దాడేనని.. తానేమీ ఎరుగనని మాజీమంత్రి విడదల అంటున్నారు. తనపై ఉన్న రాజకీయ కక్షల కారణంగానే ఇప్పుడు వేధింపులకు గురి చేస్తున్నట్టు చెబుతున్నారు. తాను ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం పనిచేస్తున్నట్టు వెల్లడించారు. తనను రాజకీయంగా తొక్కేసేందుకు ఎంపీ ఆడుతున్న నాటకమని ఆమె చెబుతున్నారు. అయితే.. దీనికి ప్రతిగా ఎంపీ లావు కూడా స్పందిస్తూ.. తనకు ఈ కేసుకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బాలాజీ క్రషర్స్ యజమానితో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అంతేకాదు.. విడదల రజనీనే తన వద్దకు రాయబారం పంపించారని చెప్పారు. ఈ కేసులో విడదల రజనీ ముద్దాయేనని వ్యాఖ్యానించారు. ఎప్పటి పగ..!ఇక, ఈ కేసు విషయాన్ని పక్కన పెడితే.. అటు లావు-ఇటు విడదలమధ్య గత ఐదేళ్ల శత్రుత్వం ఉందన్నది వాస్తవం. లావు ఎంపీగా ఉన్న సమయంలో తన నియోజకవర్గంలో వేలు పెడుతున్నారని అప్పట్లోనే రజనీ రాజకీయం చేశారు. అంతేకాదు.. లావును ముందుకు సాగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నం కూడా చేశారు. ఇక, లావు అనుచరులపై పలు సందర్భాల్లో దాడులు కూడా జరిగాయన్నది వాస్తవం. తన నియోజకవర్గంలో ఏ పనులు చేయాలన్నా.. తన అనుమతి తప్పని సరి అని అప్పట్లో రజనీ ఆంక్షలు విధించడం కూడా గమనార్హం. ఈ పరిణామాలతో లావు అప్పట్లో రాజకీయంగా నలిగిపోయా రన్నది కూడా నిజం.

# ఐటీ ఉద్యోగుల కోసం అసెంబ్లీలో పోరాడుతున్న ఏకైక ఎమ్మెల్యే

**హైదరాబాద్ :**అసెంబ్లీ అంటే తిట్టుకోవడం.. కొట్టుకోవడం.. విమర్శలు, ప్రతివిమర్శలేనా..? అధికార, ప్రతిపక్షాలు వ్యక్తిగత దూషణలకు కూడా దిగుతున్న రోజులివీ.. ప్రజా సమస్యలకు వేదిక కావాల్సిన అసెంబ్లీలు ఇప్పుడు పార్టీల మధ్య వైరాలకు కేంద్రబిందువు అవుతున్నాయి. ప్రజా సమస్యలు ఎప్పుడో పక్కకు పోయాయి. ఇక ఉద్యోగులు, ఇతర వర్గాల వారి సమస్యలకు దిక్కే లేకుండా పోయింది. కానీ ఒక్కరున్నారు.. అంతమందిలో ఒక ఎమ్మెల్యే మాత్రం ఐటీ ఉద్యోగుల గురించి ఆలోచించారు. వారి బాధను అర్థం చేసుకున్నాడు. నిండు అసెంబ్లీలో నిలదీశారు. దీంతో ఐటీ ఉద్యోగుల కోసం నిలబడ్డ ఆ ఎమ్మెల్యేపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే? ఏంటా కథ తెలుసుకుందాం.
ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రమణ్యన్ , మాజీ నీతి ఆయోగ్ సీఈఓ అమితాబ్ కాంత్ వంటి ప్రముఖులు ఎక్కువ పని గంటల కోసం వాదిస్తుండటంతో, భారతీయ ఐటీ ఉద్యోగులు మరింత సవాలుతో కూడిన పని-జీవితం మధ్య సంఘర్షణను ఎదుర్కొంటున్నారు. కొన్ని టెక్ కంపెనీలు ఇప్పటికే వారానికి 45-50 గంటలు పనిచేసేలా ఉద్యోగులను ఒత్తిడి చేస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో



కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ అసెంబ్లీలో హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగుల దుస్థితిపై గళం విప్పారు. తెలంగాణలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఎంత మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారో, వారికి కార్మిక చట్టాలు వర్తిస్తాయో లేదో ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు రోజుకు 10 గంటల పని తప్పనిసరి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వారికి పదవీ విరమణ వయస్సు ఉందా . చట్ట ప్రకారం ఏదైనా పదవీ విరమణ ప్రయోజనాలు లేదా ఇతర సౌకర్యాలు ఉన్నాయా అని కూనంనేని నిలదీశారు. ఐటీ దిగ్గజాలు తమ అమాయక ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. కంపెనీలు వారి యవ్వనం, శక్తి , తెలివితేటలను దోచుకుంటున్నాయి. లక్షల కోట్లు సంపాదిస్తున్నాయి, కానీ ఉద్యోగులకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. దీని ఫలితంగా ఈ ఉద్యోగులు 50 ఏళ్లకే కీళ్ల , నడుము నొప్పితో వృద్ధులవుతున్నారని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. వారు తమ తల్లిదండ్రులతో సమయం గడపలేకపోతున్నారని, భార్యాభర్తలు బయటకు వెళ్లి సినిమా చూడలేరని లేదా తమ పిల్లలతో ఆడుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా నిండు అసెంబ్లీలో ఏవేవో పక్కదారి పట్టించే టాపిక్ లపై చర్చ జరుగుతున్న వేళ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని ఐటీ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వారి పాలిట ఆదర్శప్రాయుడు అయిపోయాడు. ఐటీ ఉద్యోగులపై గళమెత్తిన ఏకైక ఎమ్మెల్యే కూనంనేని అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# టన్నెల్ ప్రమాదం... మరో మృతదేహం ఆనవాళ్ళు



**కర్నూలు :**నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలోని ఎస్ఎల్బీసీ టెన్నెల్లో ఫిబ్రవరి 22న జరిగిన 14 కిలోమీటర్ వద్ద చోటుచే సుకున్న ప్రమాద ఘటనలో ఎనిమిది మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ లో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ సహాయక చర్యలలో మంచి పురోగతి కనిపిస్తుంది. సహాయక చర్యల్లో 32వ రోజున మరో మృతదేహం లభించింది. నిరంతరాయంగా పని చేస్తున్న రెస్క్యూ బృందాలుమినీ హిటాచితో మట్టి ఇతర శఖలాలు తొలగిస్తున్న క్రమంలో కన్వేయర్ బెల్ట్‌కు సుమారు 50 మీటర్ల దూరంలో మృతదేహం కనిపించినట్లు తెలుస్తుంది. 32వ రోజున టన్నెల్ లో మరో మృతదేహాన్ని గుర్తించారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో గల్లంతైన ఎనిమిది మందిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి హైడ్రా బృందాలు వీరి మృతదేహాలను వెలికి తీయడానికి నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. ఇక తాజాగా మరొక మృతదేహం ఆనవాళ్లను గుర్తించారు. ఒక కాలు కనిపించడం, దుర్వాసన రావడంతో అక్కడ తవ్వకాలు చేపట్టిన వారు ఈరోజు మధ్యాహ్నం మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చే అవకాశం ఉంది. టన్నెల్ పైకప్పు కూలి పడిన ఘటనలో 8 మంది సజీవంగా సమాధి అయిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ ఘటనలో రెండు మృతదేహాలను గుర్తించగా మరో ఆరుగురు మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతోంది. టన్నెల్ లోపల డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంటన్నెల్ లోపల డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం సహాయక చర్యలలో 700 మంది నిర్విరామంగా పనిచేస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్రస్తుతం లభించిన మృతదేహం ఎవరిది అనేది నిర్ధారించవలసి ఉంది. అనుమానిత ప్రాంతాలైన డి1, డి2 కాకుండా మరోచోట తవ్వకాలు జరుపుతుండగా
ఈ మృతదేహం ఆనవాళ్లు లభించినట్టు సమాచారం. ఆ మృతదేహాన్ని రెస్క్యూ బృందాలు వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మొత్తంగా గడచిన 32 రోజులుగా జరుగుతున్న సహాయక చర్యల్లో సుమారు 700 మంది ఆపరేషన్ నిర్వహిస్తూ వారికోసం కొనసాగిస్తున్న అన్వేషణ ఇప్పటివరకు రెండు మృతదేహాలు లభ్యంకాగా మరో ఆరుగురి కోసం సొరంగంలో తవ్వకాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ విషయంపై ఆ మృతదేహం ఎవరిది అనేది గుర్తించి అధికారులు నిర్ధారిస్తూ ప్రకటన చేయాల్సి ఉంది.

# తిరుమలలో తొలి రోజే కౌంటర్లన్నీ ఫుల్..

**తిరుమల:**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం నాడు 84,198 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,665 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.94 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.
తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు అందజేసే సిఫారసు లేఖలపై శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలను కల్పించే విధానం సోమవారం నుంచి అమలులోకి వచ్చింది. తొలి రోజే 550 నుంచి 600 మంది భక్తులు వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. సేవల్లో పాల్గొన్నారు. సాధారణంగా శ్రీవారి దర్శనానికి ఒక్క రోజు ముందు ఇలాంటి సిఫారసు లేఖలను టీటీడీ అధికారులు స్వీకరిస్తుంటారనే విషయం తెలిసిందే. అదే విధంగా సోమవారం నాటి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలపై శ్రీవారి దర్శన భాగ్యాన్నికల్పించడానికి ఆదివారం నాడే వాటిని తీసుకునే ప్రక్రియ



చేపట్టారు. తొలి రోజే భారీ సంఖ్యలో సిఫారసు లేఖలు అందాయి. వీరిలో తెలంగాణ దేవాదాయ శాఖ, రెవెన్యూ, హెూమ్ మంత్రిత్వ శాఖల నుంచి అందిన సిఫారసు లేఖలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే- హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్ నగర్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధుల నుంచి పెద్ద సంఖ్యలో వీఐపీ బ్రేక్ దర్శనాల లేఖలు అందినట్లు చెబుతున్నారు. ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈ నెల 30వ తేదీన శ్రీవిశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని చేపట్టారు టీటీడీ పాలక మండలి సభ్యులు, అర్చకులు. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి. ఫలితంగా- నేటి వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం సోమవారం నాడు టీటీడీ అధికారులు ఎలాంటి సిఫారసు లేఖలను స్వీకరించ లేదు. అలాగే ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనం కోసం ఆదివారం ఏపీకి చెందిన ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫారసు లేఖలు ఇకపై శనివారం నాడే వాటిని తమకు అందజేయాల్సి ఉంటుందని టీటీడీ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే.

# కూటమికి వైసీపీ మరో షాక్

## వైజాగ్ లోనూ కడప ఫార్ములా




**విశాఖపట్నం :**ఏపీలో కూటమి ప్రభుత్వం 9 నెలల పాలన పూర్తి చేసుకుంటోంది. అదే సమయంలో విపక్ష వైసీపీపై పూర్తి ఆధిపత్యం చెలాయించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థల్లో ఫిరాయింపుల్ని తీవ్ర స్థాయిలో ప్రోత్సహించడం ద్వారా వైసీపీ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే గతంలో వైసీపీ ప్రభుత్వం తెచ్చిన చట్టం కారణంగా నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానాలు పెట్టే అవకాశం లేకపోవడంతో సైలెంట్ గా ఉన్న కూటమి.. ఇప్పుడు ఆ గడువు పూర్తి కావస్తుండటంతో వరుసగా నోటీసులు ఇస్తోంది. ఈ నేపథ్యంలో కడప జడ్పీ పీఠాన్ని కాపాడుకునేందుకు వైసీపీ తాజాగా అక్కడి జడ్పీటీసీల్ని బెంగళూరు, హైదరాబాద్ కు తరలించినట్లు వార్తలొచ్చాయి. ఇదే క్రమంలో ఇప్పుడు గ్రేటర్ విశాఖపట్నం మేయర్ సీటును కాపాడుకునేందుకు అక్కడి కార్పోరేటర్లను ప్రలోభాలకు దూరంగా బెంగళూరుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ కార్పోరేషన్లో పూర్తి మెజార్టీతో ఉన్న వైసీపీపై ఆధిపత్యం కోసం కార్పోరేటర్లను తమవైపు తిప్పుకుంటున్న కూటమి పార్టీలకు దీంతో షాక్ తగిలినట్లయింది. 2021లో జరిగిన ఎన్నికల్లో గ్రేటర్ విశాఖ కార్పోరేషన్లో 98 కార్పోరేటర్లకు గానూ వైసీపీ 59 సీట్లను కైవసం చేసుకుంది. దీంతో గొలగాని హరి వెంకట కుమారిని మేయర్ పీఠంపై కూర్చోబెట్టారు. అయితే ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం స్థానంలో కూటమి రావడంతో కార్పోరేటర్ల ఫిరాయింపులు మొదలయ్యాయి. కూటమి పార్టీల ప్రలోభాలతో వైసీపీ కార్పోరేటర్లు గీట దాటడం ప్రారంభించారు. తాజాగా ఆరుగురు కార్పోరేటర్లు ఇలా వైసీపీని కాదని టీడీపీ, జనసేనలో చేరిపోయారు. మరో ఆరుగురు గీట దాటితే మేయర్ పీఠం కూటమి కైవసం చేసుకోవడం ఖాయంగా మారింది. దీంతో అవిశ్వాసం కోరుతూ కలెక్టర్ కు నోటీసిచ్చారు. ఈ నేపథ్యంలో తమ కార్పోరేటర్లను కాపాడుకునేందుకు కడప జడ్పీ తరహాలోనే బెంగళూరు క్యాంప్ కు వైసీపీ తరలించినట్లు తెలుస్తోంది. తద్వారా వారిని కూటమి పార్టీలు ప్రలోభాలకు గురి చేయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే మెజార్టీకి దగ్గరగా కార్పోరేటర్లు కూటమి పార్టీల్లోకి ఫిరాయించడంతో లెక్కలు క్షణక్షణానికి మారుతున్నాయి. తమకు పూర్తి మెజార్టీ వచ్చేసిందని అనుమతిచ్చే అవకాశముంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తిరుమలలో కీలక ఘట్టానికి శ్రీకారం


**తిరుమల:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం నాడు 65,487 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 23,909 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.75 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

ఈ నెల 30వ తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది పండగ. శ్రీ విశ్వావసు నామ ఉగాది పండగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు చర్యలు తీసుకుంటోన్నారు. అదే రోజున వేలాదిమంది భక్తుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని




శాస్త్రోక్తంగా చేపట్టనున్నారు.ఉగాది పండగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తోన్నారు. వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం జరుగుతుంది. ఉగాది రోజున ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా మలయప్పస్వామివారు ఆలయంలోనికి ప్రవేశిస్తారు.అనంతరం శ్రీవారి మూ లవిరాట్టు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. ఆ తరువాత పంచాగ శ్రవణ కార్యక్రమం ఉంటుంది. టీటీడీ ఆగమ పండితులు, అర్చకులు శ్రీవారి ఆలయం బంగారు వాకిలి వద్ద శాస్త్రోక్తంగా ఉగాది ఆస్థానాన్ని నిర్వహిస్తారు.ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం శాస్త్రోక్తంగా ముగిసింది. ఈ తెల్లవారు జామున 6 గంటలకు శుద్ధి కార్యక్రమం ఆరంభమైంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులు, కార్యనిర్వాహణాధికారి జే శ్యామలరావు, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి ఇందులో పాల్గొన్నారు.ఆనందనిలయం, ధ్వజస్తంభం, బంగారువాకిలి, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి.. తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేశారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు.శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.సంవత్సరంలో నాలుగుసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అనాదిగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేడు టీటీడీ అధికారులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

# ఏపీలో మల్టీప్లెక్స్ , మాల్స్ లో ఇక ఫ్రీ పార్కింగ్ కండిషన్స్ అప్లై



మల్టీప్లెక్స్ లేదా మాల్స్ కు వెళ్తున్నామంటే అక్కడ షాపుల్లో ఉండే రేట్ల కంటే వాటి పార్కింగ్ లో వాహనాలకు విధించే ఛార్జీలు చూసి వాహనదారులు బెంబేలెత్తుతుంటారు. దీంతో ఈ వివాదం ప్రతీ రాష్ట్రంలోనూ, ప్రతీ మల్టీప్లెక్స్, ప్రతీ మాల్ లోనూ ఉంది. దీనిపై వినియోగదారుల ఫోరాలు, కోర్టులు ఎన్ని తీర్పులు ఇచ్చినా అవి అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం మల్టీప్లెక్స్ లు, మాల్స్ లో పార్కింగ్ ఫీజులపై కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలోని మల్టీప్లెక్స్ లు, మాల్స్ లో ఉన్న పార్కింగ్ స్థలాల్లో వాహనాల పార్కింగ్ కు తొలి అరగంట పాటు పూర్తి ఉచితంగా నిర్ణయించారు. ఆ తర్వాత మాత్రమే కొన్ని షరతులతో ఆయా మల్టీప్లెక్స్ లు, మాల్స్ పార్కింగా ఛార్జీలు విధించేందుకు అవకాశం కల్పించారు. ఈ షరతుల్లో ఆయా మల్టీప్లెక్స్ లలో ఉండే సినిమా థియేటర్లలో సినిమాలకు వెళ్లిన వారు టికెట్ చూపిస్తే ఎలాంటి పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదు.అలాగే మాల్ కు వెళ్లిన వారు షాపింగ్ చేసిన బిల్లు చూపించినా పార్కింగ్ ఫీజు నుంచి మినహాయింపు ఇస్తారు. ఈ రెండూ కాకుండా ఊరికే మాల్ లో తిరిగేసి వచ్చే వారికి మాత్రం అరగంట తర్వాత వారి వాహనాలకు పార్కింగ్ పీజు వసూలు చేస్తారు. అయితే ఈ ఫీజు ఎంత వసూలు చేయాలనే దానిపై మాత్రం ప్రభుత్వం ప్రత్యేకంగా ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. అంటే ప్రస్తుతం ఆయా మల్టీప్లెక్స్ లు, మాల్స్ లో ఎంత పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారో అదే వీరికి వర్తించబోతోంది. దీంతో మల్టీప్లెక్స్ లలో సినిమాకో, మాల్స్ లో షాపింగ్ కు వెళ్లిన వారికి మాత్రం పార్కింగ్ ఫీజుల నుంచి ఊరట లభించినట్లే. వచ్చే నెల 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి.

# కోనోకార్పస్ మొక్కలు వెంటనే తొలగించాలి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**హైదరాబాద్ :** హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సమా వేశాల్లో భాగంగా మంత్రులు ఆయా శాఖల పద్దులను ప్రవేశపెట్టారు. వీటిపై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ హయాంలో 200 కోట్ల చెట్లను పెట్టామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతం ఏడు శాతం పెరిగిందని తెలిపారు.దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ.

# లగ్గం వేడుకల్లో ఆంక్షలు డీజేలు, ప్రీవెడ్డింగ్ షూట్స్ నిషేధం



**ఉమ్మడి ఆదిలాబాద్:** వావాహ వేడుకలు రోజురోజుకు శ్రుతిమించుతూ సంస్కృతి, ఆచా రాలు కనుమరుగవుతున్ననేపథ్యంలో లంబడా గిరిజన పెద్దలు నిషేధాజ్ఞలు విధిస్తూ తీర్మానాలు చేయడం ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయా శంగా మారింది. సంపన్న, పేద వర్గాల మధ్య పెళ్లి వేడుకలు, కానుకలు కుటుంబాల మధ్య చిచ్చు రేపు తుండడంపై లంబాడా గిరిజన సంఘాల నేతలు సమావేశమై పలు ఆంక్షలతో కూడిన తీర్మానాలు చేశారు.గతంలో సంప్రదాయబద్ధంగా ఎలాంటి ఖర్చులు లేకుండా సాదాసీదాగా పెళ్లిళ్లు జరిగేవి. ఇప్పుడు మాత్రం పెళ్లికి ముందే అసభ్యకరమైన ప్రీ వెడ్డింగ్ షూట్ లు, హల్దీ ఫంక్షన్లు, డీజే సౌండ్స్ తో పేరంటాలు సాధారణ తంతుగా మారాయి. వీటివల్ల లక్షల్లో ఖర్చు పెరగడమే గాక పేద, ధనిక కుటుంబాల మధ్య అసమానతలు రేకెత్తిస్తున్నాయి. లక్షల్లో కానుకలు, 20 తులాల పైనే బంగారం డిమాండ్ చేయడంతో పెళ్లి జరిగిన కొన్ని రోజులకే పచ్చని కాపురాలు కూలిపోతున్నాయి.

# తెలంగాణ అప్పులు.. ఆర్థిక ముఖచిత్రం ఎలా ఉందంటే

**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలమైన పునాదులతో ఏర్పడినా, గడిచిన పదేళ్లలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందనేది వాస్తవం. ఒకప్పుడు ధనిక రాష్ట్రంగా పేరుగాంచిన తెలంగాణ, నేడు భారీగా పెరిగిన అప్పులతో ఆర్థికంగా ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రతి నెలా వేల కోట్ల రూపాయలను కేవలం అప్పుల వడ్డీల రూపంలో చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కీలక ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం రూ.4,42,298 కోట్ల అప్పుల్లో ఉంది. దేశంలోని రాష్ట్రాల అప్పుల జాబితాలో తెలంగాణ 24వ స్థానంలో ఉండటం గమనార్హం. ఈ భారీ అప్పు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నప్పటికీ, రాష్ట్రంలో ఐటీ రంగం మాత్రం గణనీయమైన పురోగతిని సాధిస్తోంది. గత ఆరు సంవత్సరాలలో ఏకంగా 10,189 కొత్త ఐటీ కంపెనీలు ప్రారంభం కావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఒక ఆశాకిరణంగా కనిపిస్తోంది.–ఐటీ రంగం: ఆర్థిక వృద్ధికి చోదక శక్తికేంద్ర మంత్రి హర్ష మల్హోత్రా అందించిన సమాచారం ప్రకారం.. ఈ కొత్తగా ఏర్పాటైన ఐటీ కంపెనీలు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతమిచ్చాయి. గత ఐదు సంవత్సరాలలో ఈ సంస్థల ద్వారా రూ.14,865 కోట్ల టర్నోవర్ సాధించడం ఒక విశేషమైన విషయం. అయితే ఇదే సమయంలో 3,369 ఐటీ సంస్థలు మూతపడటం కొంత ఆందోళన కలిగిస్తోంది. ఈ గణాంకాలు తెలంగాణలో ఐటీ రంగం శరవేగంగా విస్తరిస్తున్నప్పటికీ, ఆ వృద్ధిని నిలబెట్టుకోవడంలో కొన్ని సవాళ్లు ఉన్నాయని స్పష్టం చేస్తున్నాయి.హైదరాబాద్ నగరం ఇప్పటికే దేశంలోనే ఒక ప్రధాన ఐటీ హబ్‌గా గుర్తింపు పొందింది. అనేక అంతర్జాతీయ , జాతీయ ఐటీ కంపెనీలు ఇక్కడ తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. కొత్తగా ఏర్పాటవుతున్న కంపెనీలు ఈ రంగానికి మరింత ఊపునిస్తున్నాయి. అయితే ఇంత పెద్ద సంఖ్యలో కంపెనీలు మూతపడటానికి గల కారణాలను విశ్లేషించడం, వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరం. పోటీ, ఆర్థిక ఒత్తిళ్లు, సరైన మద్దతు లేకపోవడం వంటి కారణాల వల్ల కంపెనీలు మూతపడే అవకాశం ఉంది. అప్పుల పెరుగుదలకు కారణాలేమిటి?తెలంగాణ రాష్ట్రంలో అప్పులు పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ మౌలిక



సదుపాయాల ప్రాజెక్టులు, వివిధ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు , ఇతర పరిపాలనా ఖర్చులు అప్పుల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఉన్న ఆర్థిక మిగులు క్రమంగా అప్పుల లోటుగా మారడానికి గల కారణాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.మౌలిక సదుపాయాల అభివృద్ధి అనేది రాష్ట్ర భవిష్యత్తుకు చాలా ముఖ్యమైనది. రోడ్లు, విద్యుత్, నీటిపారుదల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల దీర్ఘకాలికంగా ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. అదేవిధంగా, సంక్షేమ పథకాలు పేద , బలహీన వర్గాల వారికి సహాయపడతాయి. అయితే, ఈ పథకాల అమలులో ఆర్థిక క్రమశిక్షణ పాటించడం.. వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం చాలా ముఖ్యం.– ఐటీ రంగం: అప్పుల భారాన్ని తగ్గించే మార్గమా?తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి ఐటీ రంగం ఒక ముఖ్యమైన ఆయుధంగా మారగలదు. ఈ రంగం ద్వారా వచ్చే ఆదాయం రాష్ట్ర ఖజానాకు గణనీయమైన సహకారం అందిస్తుంది. కొత్త కంపెనీల ఏర్పాటు , వాటి ద్వారా జరిగే టర్నోవర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఉద్యోగ కల్పన కూడా ఈ రంగం ద్వారా సాధ్యమవుతుంది, తద్వారా ప్రజల ఆదాయం పెరుగుతుంది మరియు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.హైదరాబాద్‌ను ఒక అంతర్జాతీయ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేయడంలో తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం అభినందనీయం. అయితే, ఈ విజయాన్ని కొనసాగించడం.. మరింతగా విస్తరించడం చాలా ముఖ్యం. ఐటీ కంపెనీలు మూతపడకుండా నిరంతరం వృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలి. కొత్తగా ఏర్పాటవుతున్న కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా ఐటీ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయవచ్చు.–ప్రభుత్వ పాత్ర: సమతుల్యత సాధించగలదా?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రెండు కీలకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది .. ఒకటి పెరుగుతున్న అప్పుల భారం, మరొకటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ రంగాన్ని మరింతగా ప్రోత్సహించడం. ఈ రెండు అంశాలను సమర్థవంతంగా నిర్వహించగలిగితేనే భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం అప్పులను నియంత్రించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అనవసరమైన ఖర్చులను తగ్గించడం, ఆదాయ వనరులను పెంచుకోవడం, ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి చర్యల ద్వారా అప్పుల భారాన్ని క్రమంగా తగ్గించవచ్చు. అదే సమయంలో, ఐటీ రంగానికి మరింత ప్రోత్సాహం అందించడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవచ్చు.కొత్త ఐటీ కంపెనీలను ఆకర్షించడానికి పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను రూపొందించాలి. ఇప్పటికే ఉన్న కంపెనీలు తమ కార్యకలాపాలను విస్తరించడానికి అవసరమైన సహాయం అందించాలి. పరిశోధన మరియు అభివృద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయవచ్చు . తద్వారా ఐటీ రంగంలో తెలంగాణ తన ప్రత్యేకతను నిలబెట్టుకోగలదు.– భవిష్యత్తు ప్రణాళికలు కీలకంమొత్తంగా చూస్తే, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒక సంక్లిష్టమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తోంది. ఒకవైపు భారీగా పెరిగిన అప్పుల భారం ఆందోళన కలిగిస్తుంటే, మరోవైపు ఐటీ రంగంలో కనిపిస్తున్న పురోగతి ఆశాకిరణంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను సమతుల్యంగా నిర్వహించగలిగితేనే భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.కొత్త ఐటీ కంపెనీల సంఖ్యను పెంచడంతో పాటు, వాటి దీర్ఘకాలిక ఉనికిని కాపాడుకోవడానికి స్పష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. అప్పులను నియంత్రించడానికి సమర్థవంతమైన ఆర్థిక విధానాలను అమలు చేయాలి. ఈ దిశగా ప్రభుత్వం తీసుకునే చర్యలు తెలంగాణ ఆర్థిక భవిష్యత్తును నిర్దేశిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన పాలన , దూరదృష్టితో కూడిన ప్రణాళికల ద్వారా తెలంగాణ ఎదగగలదు.

# మంత్రి లేని తెలంగాణ రాజధాని.. ఈసారీ క్యాబినెట్ లో చోటులేదా



**హైదరాబాద్** :పదేళ్ల కేసీఆర్ పాలన ముగిసి.. ప్రజా ప్రభుత్వం పేరిట తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడి దాదాపు ఏడాదిన్నర అవుతోంది. ఇప్పటికే పావు వంతు టర్మ్ ముగిసింది అని ప్రతిపక్షాల నుంచి సెటైర్ లు వస్తున్నాయి. జమిలి ఎన్నికలు రాకుంటే మిగిలింది మూడున్నరేళ్లే. జమిలి వస్తే మరో అంతకుముందే టర్మ్ ముగుస్తుందని చెబుతున్నారు.ఇప్పటికీ తెలంగాణకు హోం మంత్రి లేరు. అత్యంత కీలక ఈ శాఖను నేరుగా ముఖ్యమంత్రే చూస్తున్నారు. తాజాగా క్యాబినెట్ విస్తరణ ముందుకువచ్చింది. మొత్తం ఆరు ఖాళీలకు గాను నాలుగు బెర్తులు భర్తీ చేస్తారని కథనాలు వినిపిస్తున్నాయి.ఈ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు తొలిసారి ప్రాతినిధ్యం లభించబోతోంది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి పదవి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి నారాయణపేట ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రిగా చాన్స్ దొరుకుతుందని అంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి గడ్డం వివేక్, నల్లగొండకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికీ అమాత్య యోగం పట్టనుందని చెబుతున్నారు.మరి హైదరాబాద్ కు...?తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద నగరం.. దేశంలోని పెద్ద నగరాల్లో ఒకటైన హైదరాబాద్ కు తెలంగాణ మంత్రివర్గంలో మాత్రం చోటు లేకుండాపోతోంది. 2023 చివర్లో జరిగిన ఎన్నికల్లో కోర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా నెగ్గలేదు. దీంతో ఖైరతాబాద్ నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఒకప్పటి కాంగ్రెస్ నాయకుడు అయిన దానం నాగేందర్ ను ఆకర్షించింది. కానీ, తాజా మంత్రివర్గం విస్తరణలో దానంతో పాటు హైదరాబాద్ నుంచి ఎవరికీ చాన్స్ లేనట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), కాలె యాదయ్య (చేవెళ్ల)లకూ చాన్స్ లేనట్లే అంటున్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో శ్రీగణేశ్ గెలుపొందినా ఈయన పూర్తిగా కొత్తవారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు కూడా తెలంగాణ మంత్రివర్గంలో ప్రతినిధ్యం లేదు. ఈ జిల్లా ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం), రామ్మోహన్ రెడ్డి (పరిగి), మనోహర్ రెడ్డి (తాండూర్)లకూ ఈసారి మంత్రివర్గంలో చోటు దక్కడం లేదని పేర్కొంటున్నారు.గ్రేటర్ హైదరాబాద్ లోని అత్యంత కీలకమైన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి మంత్రి లేకుండానే తెలంగాణ మంత్రివర్గం మరికొన్నాళ్లు కొనసాగనుందన్నమాట.

# మొత్తానికి సాధించారు.. మంత్రి వర్గ విస్తరణ వేళ వివేక్ తో మల్లారెడ్డి సరదా సంభాషణ

**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ పైన ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా మంత్రివర్గ విస్తరణ పైన ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు త్వరలోనే మంత్రివర్గ విస్తరణ చేయడానికి ముహూర్తం ఖరారైంది. ప్రస్తుతం రాష్ట్రంలో 6 మంత్రి పదవులు ఖాళీ ఉండగా ఎవరెవరికి ఇవ్వాలి అన్న విషయం పైన అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.మంత్రి వర్గ విస్తరణ అసెంబ్లీ లాబీలో ఆసక్తికర సంభాషణఅన్ని సామాజిక వర్గాలకు సమానమైన ప్రాధాన్యతను కల్పిస్తూ మంత్రివర్గంలో స్థానం కేటాయించాలని భావించినట్లు తెలుస్తుంది. మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు బీసీలకు, ఒక రెడ్డి సామాజిక వర్గానికి, ఒక ముస్లిం సామాజిక వర్గానికి, ఒక ఎస్సీ సామాజిక వర్గానికి మంత్రులుగా అవకాశం ఇచ్చే పరిస్థితి ఉంది. అయితే ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో ప్రస్తుతం రాజకీయ వర్గాలలో కూడా ఆసక్తికర సంభాషణలు చోటుచేసుకుంటున్నాయి.మొత్తానికి సాధించారు అంటూ వివేక్ తో మల్లారెడ్డి వ్యాఖ్యలు

నేడు తెలంగాణ అసెంబ్లీ లాబీలో ఆసక్తికర విషయం పైన చర్చ జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి పలకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన గడ్డం వివేక్ వెంకటస్వామి తో సరదా సంభాషణ చేశారు. వివేక్ వెంకటస్వామి తో మాట్లాడిన మల్లారెడ్డి మొత్తానికి సాధించారు..



సీఎం, డిప్యూటీ సీఎం కంటే ముందే ఢిల్లీ వచ్చారు అంటూ మల్లారెడ్డి వ్యాఖ్యలు చేశారు.వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హడావుడి మాత్రమే నడుస్తోందని చలోక్తులుఅందుకు వివేక్ వెంకటస్వామి లేదు.. నేను వేరే పని మీద వెళ్లాను అంటూ సమాధానం ఇచ్చారు. ఇక ఆయన మాటలను వింటున్న మల్లారెడ్డి పట్టించుకోనట్టే మాట్లాడుతూ రాష్ట్రంలో వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హడావుడి మాత్రమే నడుస్తోంది అంటూ చలోక్తులు విసిరారు. ఇక ఆ మాటకు వివేక్ వెంకటస్వామి నవ్వుతూ కెసిఆర్, మల్లారెడ్డి కుటుంబాలది కూడా నడుస్తుంది కదా అంటూ రివర్స్ పంచ్ వేశారు.వివేక్ మంత్రి పదవి పక్కా.. మల్లారెడ్డి చెప్పిందిదేమల్లారెడ్డి ఇప్పుడు మాది నడవడం లేదు, అంతా మీ రాజ్యమే అంటూ వ్యాఖ్యలు చేశారు. మొత్తానికి ఈ ఆసక్తికర సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వివేక్ మంత్రి పదవి పక్కా అని మల్లారెడ్డి వ్యాఖ్యలతో తాజాగా అందరికీ అర్థం అయ్యింది.

# రైతులకు అదనపు ఆదాయం వ్యాపకంగా తేనెటీగల పెంపకం







**వనపర్తి జిల్లా25 :**(పెద్దమందడి మండలం) రైతులు తేనెటీగల పెంపకాన్ని అదనపు ఆదాయపు వ్యాపకంగా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా చేపట్టవచ్చని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు.
శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధి లోని ఉద్యాన కళాశాల వేదికగా జిల్లా స్థాయి తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో గల కూరగాయల పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ఈరోజు మొదలైంది. ఈ సందర్భంగా డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... భారతదేశంలో లభించే తేనే అత్యంత శ్రేష్టమైనదని, పోషక విలువలతో పాటు ఔషధ గుణాలు ఉండటం వల్ల ఎగుమతికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. తేనెటీగలు పెంపకం వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా ఎదిగితే రైతులకు అదనపు ఆదాయం కచ్చితంగా లభిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి, పర్యావరణానికి, మానవ సమాజానికి ఎక్కువగా ఉపయోగపడి ఏకైక పరిశ్రమగా తేనెటీగల పెంపకం పేరు పొందిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సాధించబోయే తీపి విప్లవానికి ప్రధాన భూమిక తేనెటీగల పెంపకం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనేక బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు తేనెటీగల పెంపకానికి ఆర్థిక మద్దతు ఇస్తున్నాయని, లోన్లు సైతం ఏర్పాటు చేస్తున్నందు వల్ల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని అదనపు ఆదాయం పొందాలని రైతులను కోరారు. కేవలం కుటుంబ సభ్యులతోనే తక్కువ పెట్టుబడి తో సంవత్సరం అంతా ఉపాధి తేనెటీగలు పెంపకంతో సాధ్యమవుతుందని తెలిపారు. తేనెకు ఎంతకాలమైన నిలువ ఉండే సామర్థ్యం ఉంటుందని అందువల్ల నష్టాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉండవని, లాభసాటి వ్యాపారానికి తేనెటీగల పెంపకం మొదటి ప్రాధాన్యత అని డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఇప్పటికి తేనెటీగల పెంపకంలో అనుభవం పొందిన రైతులు, పరిశ్రమల దగ్గర రైతులకు శిక్షణ ఇప్పిస్తామని శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎస్. కె. నిఖిల్ తెలిపారుఈ కార్యక్రమంలో కూరగాయల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి ఎస్ కే నిఖిల్, విస్తరణ అధికారి పోతరాజు యాదయ్య, అలాగే భూత్పూర్, పెద్దమందడి, కొత్తకోట మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సుమారు 30 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన శిక్షణ దారులు, సోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ... ఆరు రోజుల కార్యక్రమం లో తేనెటీగల జాతులు, శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం, తేనె పట్టు నిర్వహణ, తేనె తీయుట విధానం మరియు తేనెటీగల పెంపకం ద్వారా లభ్యమయ్యే ఉత్పత్తులు మార్కెటింగ్ మెలకువల గురించి శిక్షణ ఇస్తామని తెలిపారు.

# ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు**
**దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**



**ఉమ్మడి వరంగల్ :**మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల పరిధిలోని కే ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూమైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసి కట్టుగా చేసుకుంటేనే బాగుంటుం దన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చు కుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మనీ శేకర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి, జక్కుల రజిత తో పాటు జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, సయ్యద్ ఇంతియాజ్, హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, సయ్యద్ జలీల్, మొహమ్మద్ అఫ్జల్, సయ్యద్ సలీం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ఉమ్మడి వరంగల్:**గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన పిసి అండ్ పి ఎన్ డి టి అధారిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్ట నియమాలను పాటించాలని, సక్రమంగా రికార్డులు నిర్వహిం చాలని, ప్రతి హాస్పటల్లో పిసి అండ్ పి ఎన్ డి టి చట్టానికి సంబంధించిన బోర్డును అందరికీ కనిపించే విధంగా ప్రదర్శిం చాలని, వైద్యాధికారులు రిజిస్టర్ అయిన కేంద్రాలనే కాక రిజిస్టర్ గాని ఆసుపత్రులను కూడా తనిఖీ చేయాలని అన్నారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు పబ్లిక్ స్థలాల్లో గోడ పత్రికలను ప్రదర్శించాలనీ స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఎస్ హెచ్ జి గ్రూపులను కూడా భాగస్వాములు చేయాలన్నారు. గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించడమే గాక గర్భిణీ స్త్రీలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డిఓ మీనా శ్రీను, డిడబ్ల్యుఓ జయంతి కమిటీ సభ్యులు ఇవి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల మరియు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందాం..: పోకల

**-శ్రీ విశ్వావసు నామ "ఉగాది" నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందామని టిపిసి మాజీ బోర్డు మెంబర్, భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు..**



**హుజూర్ నగర్:**మంగళవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మహిళా భక్తులతో కలిసి ఉగాది పండుగ విశిష్టతను తెలుపు తూ ప్రచారం నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు తలమానికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిలుస్తుందన్నారు. ప్రాశ్చాత్య విష సంస్కృతి వలయంలో చిక్కుకుని, మన తొలి పండుగ వేడుకలను విస్మరించి బ్రిటిష్ క్యాలెండర్ లోని జనవరి ఒకటో తారీఖున కొత్త సంవత్సరం అంటూ వేడుకలు జరుపుకునే దుస్థితి దౌర్భాగ్యకరమన్నారు. యావత్ భారతీయ సమాజం అనుసరిస్తున్నటువంటి పంచాంగ తిథి నక్షత్రాల ముహూర్త బలములను సూచించే ఉగాది పర్వదినం రోజున అబ్బురప ్రిచేలా ఘనంగా కొత్త సంవత్సర జరుపుకుందామ న్నారు. ఆనాడు వేకువజామునే మన ఇంటి ముంగిళ్లలో కల్లాపు చల్లి కొత్త సంవత్సర శ్రీ విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తూ ముగ్గులు పెట్టాలన్నారు. ఉగాది పచ్చడి, నైవేద్యాలను సేవించి, సాయంత్రం నాలుగు గంటలకు రామాల యంలో నిర్వహించే పంచాంగ శ్రవణం కార్యక్రమంలో అందరం పాల్గొందామన్నారు. కార్యక్రమంలో బొలిశెట్టి వినోద, మలికంటి యశోద, బాల్తు వరమ్మ, , బాల్తు నాగమణి, బత్తిని సుగుణమ్మ, పోకల రాజేశ్వరి, పోకల సంధ్య, తదితరులున్నారు.

# చేప కాదిది పోషకాల పుట్ట..! ఒక్క ముక్క తింటే చాలు 300లకు పైగా రోగాలు పరార్..!!



సిఫార్సు చేస్తారు. కానీ, వీటిలో చికెన్, మటన్, చేపలు, రొయ్య లు వంటి సముద్ర ఆహారం కూడా మనకు కావాల్సిన పోషక వనరులు కలిగి ఉంటుంది. అయితే, మటన్ ఎక్కువగా తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. అందుకే చాలా మంది చికెన్ ఎక్కువగా తినడాని కి ఇష్టపడతారు. వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉండే చేపలు, ఇతర సముద్ర ఆహారాలు కూడా మాంసాహార జాబితాలోకి చేరుస్తారు. ప్రతిరోజూ చేపలు తినడం వల్ల మొత్తం శారీరక పనితీరు మెరుగుపడుతుంది. వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇక్కడ మనం పోషకాలకు నిలయంగా పిలిచే ఒక చేప గురించి తెలుసుకోబో తున్నాము. పోనో చేపలోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు సహా యపడుతుంది. ఆకలిని నియంత్రి స్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. పిల్లల పెరుగుదల, ఆరోగ్యం లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన గుండెకు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం. మన శరీరాలు ఒమే గా 3 కొవ్వు ఆమ్లాలను ఉత్పత్తి చేయవు. కాబట్టి, వాటిని సమతు ల్య ఆహారం నుండి పొందేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇది మెదడు పనితీరు, జ్ఞానాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాదాపు 100 గ్రాముల పోనో చేప 106 కేలరీలను అందిస్తుందని చెబుతారు. అందువల్ల ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ మంచి పోషకాహార వనరుగా పరిగణించబడుతుంది. పోనో చేప. ఇది మనకు కావాల్సిన పోషకాల నిధిగా పిలుస్తారు. దీంతో మనిషి శరీరం, ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరిచే లక్షణాలు సమృద్ధిగా నిండివుంటాయని పోషకాహార నిపు ణులు చెబుతున్నారు. పోనో చేపలో కాల్షియం, భాస్వరం పుష్క లంగా ఉంటాయి. ఇది ఎముకలు, దంతాలకు మంచిది పోనో చేపలో ప్రోటీన్, విటమిన్ ఎ, విటమిన్ డి, కాల్షియం, భాస్వరం, అయోడిన్, మెగ్నీషియం, సెలీనియం కూడా పుష్కలంగా ఉన్నా యి. పోనో చేపలో ఉండే విటమిన్ ఎ, దృష్టిని పదునుపెడు తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, ఇది కంటి రెటీనా, బయటి పొరను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది. అంతేకాదు.. పోనో చేపలో విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల ఇది చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుంది. అదనంగా రోగనిరోధక శక్తిని మెరుగుపం ్చడానికి విటమిన్ E కూడా అవసరం. పోనో చేపలోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది ఆకలినినియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతినికలిగిస్తుంది పిల్లల పెరుగుదల, ఆరోగ్యంలో ముఖ్యమైనపాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన గుండెకు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం.

పోనో చేపలోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు సహాయ పడుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. పిల్లల పెరుగుదల, ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన గుండెకు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం. మన శరీరాలు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలను ఉత్పత్తి చేయవు. కాబట్టి, వాటిని సమతుల్య ఆహారం నుండి పొందేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇది. .ఆరోగ్యం విషయానికి వస్తే వైద్యుల నుండి పోషకాహార నిపుణుల వరకు అందరూ ముందుగా కూరగాయ లు, పండ్లు తినాలని

# పుట్టుచీర కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



**వనపర్తి జిల్లా25 :**హైదరాబాద్ కొండాపూర్‌లోని, ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన పెద్దమందడి మండలం మనగిల్ల గ్రామానికి చెందిన మంగలి వెంకట్రాములు, మనవరాలు యశస్విని పట్టుచీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పిల్లల జీవితాల్లో ముఖ్యమైన రోజులను ఈ విధంగా నిర్వహించుకోవడం శుభసూచకమని, ఇలాంటి ఆనందాలు వారి భవిష్యత్తులో మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనిగిల్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల మహేష్, ఆర్యభవన్ శ్రీను, చీర్ల శేఖర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పిన కల్వకుంట్ల వంశీధర్ రావు



**సిద్దిపేట:**సిద్దిపేట బిఆర్ఎస్ నాయకులు బండం శ్రీనివాస్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బండం శ్వేత గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈరోజు బండం శ్రీనివాసరెడ్డి నివాసానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుకెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు గారు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

# క్షయ ను జయిద్దాం



క్షయ... అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధినాలుగువేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**
ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు:**2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం. సాయంత్రం, రాత్రి సమయాల్లోజ్వరం, చెమటలుపట్టడం. అవాంఛనీయంగాబరువు తగ్గడం. ఆకలి మందగించడం. ఆయాసం, నీరసించిపోవడం. దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.

**ఎలా నిర్ధారిస్తారు?**
తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**
క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# నెల గడవక ముందే జీతాలు చెల్లింపు సంతోషం వ్యక్త పరిచిన సమగ్ర శిక్ష సిబ్బంది



**మన్యం జిల్లా సాలూరు రూరల్. మార్చి25.:** నెల గడవక ముందే సమగ్ర శిక్ష (విద్యాశాఖ) లో అన్ని విభాగాల్లో లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మార్చి నెల గడవక ముందే వారం రోజులు ముందుగానే జీతాలు చెల్లింపు జరిగింది.తమ కష్టాలను గుర్తించి కూటమి ప్రభుత్వం సకాలంలో జీతాలు అందించడమే కాకుండా ఈనెలలో వారం రోజులు ముందుగానే జీతాలు చెల్లించి నందుకు కూటమి ప్రభుత్వం పట్ల సంతోషం వ్యక్త పరిచారు.గత ఐదు సంవత్సరాల కాలంలో ఏనాడూ సకాలంలో జీతాలు అందక ఆర్ధికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ఇబ్బందులు పోయి సకాలంలో జీతాలు అందుతున్న దుకు కూటమి ప్రభుత్వం నకు జీతాలు విషయం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గత ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె కాలంలో ఇచ్చినటువంటి హామీలు మినిమం టైం స్కేల్, ఉద్యోగ భద్రత మొదలగు హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చి ఈ ప్రభుత్వం ఆర్థికంగా మా ఉద్యోగులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం ను వేడుకున్నారు.

# లంబాడిగూడ వారసంత (బజారు )వేలం పాట

**బెజ్జూర్ :మార్చి 25,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని లంబాడిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడిగూడ వారసంత (బజారు,)2025-2026 సంవత్స రాలకు గాను మార్చి 28 శుక్రవారం ఉదయం 10-30గంటల నుండి మధ్యాహ్నం 1-00వరకు గ్రామపంచాయతీ ఆవరణలో వేలం నిర్వహిస్తామని గ్రామస్తులు పాల్గొనవలసిందిగా లంబాడిగూడ జీపీ ఇంచార్జీ కార్యదర్శి గురుదాస్ ఒక ప్రకటనలో తెలిపారు.


గ్రామ పంచాయతీ కార్యాలయం లంబాడిగూడ
మండలం బెజ్జూర్, జిల్లా కుమురం భీం ( ఆసిఫాబాద్)
లేఖ నం. 01 / GPS / 2025. ప్రకటన తేదీ : 24/03/2025

# ఫార్మసీ విద్యార్థుల రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**ఐ పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ తేజావత్**



**గార్ల :మార్చి 25,** :తెలంగాణ రాష్ట్రంలో గత 4 సంవత్సరాలుగా ఫార్మసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక, కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్స్ విషయంలో విద్యార్థులకు ఇబ్బందులు పెడుతున్నారని ఐ పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ తేజావత్ ఆవేదన వ్యక్తం చేశారు . విద్యార్థులు పై చదువులు చదివే విధంగా ప్రోత్సకాలు అందిస్తూ ప్రస్తుత ఇబ్బందులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రంలో ఉన్న ఫార్మసీ విద్యాసంస్థల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి ఆరోగ్య విద్యను ప్రోత్సహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివకుమార్ తేజావత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పండుగలు సోదరభావాన్ని నింపుతాయి: రాజ్ కుమార్ రెడ్డి మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నారాయణపేట: మార్చ్ 25** :పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట ఈద్గా కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నారాయణపేటలోని వారి నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు రాజ్ కుమార్ రెడ్డి పండ్లను తినిపించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజ్ కుమార్ రెడ్డిని ముస్లిం సోదరులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను తెలుసుకున్న ఆయన ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అబ్దుల్ సలీం, జాకీర్ హాజారి, దస్తగీర్ చాంద్, మొయినుద్దీన్, మొహమ్మద్ తఖీ మొజిన్, గౌస్, ఆరీఫ్, మొహ్మద్ ఇస్మాయిల్ హాజారి, ఈజాజ్ మడ్కీ, మొజిన్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, గోపాల్, శివరాజ్, నర్సింహులు, చామకూర నగేష్, ఎం.సంతోష్, నందుకుమార్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్యామలాంబ అమ్మవారి హుండి లెక్కింపు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మార్చి 25,**
:శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం సాలూరు యందు మార్చి 24 న హుండి తెరిచి లెక్కించడం జరిగింది. సదరు హుండి ఆదాయం మూడు నెలలకు గాను 77,850 వచ్చింది. ఈ లెక్కింపు కార్యక్రమం లో శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం మాజీ కమిటీ చైర్మన్ మండల ఈశ్వర రావు, శ్యామలాంబ ఉత్సవ కమిటీ చైర్మన్ అక్యాన అప్పారావు, గ్రామ పెద్దలు అర్చకులు హుండి పరిరక్షణ అధికారిగా బి. అప్పలనాయుడు, జూనియర్ అసిస్టెంట్ శ్యామలాంబ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి టి. రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ హామీ ఏమైంది సీఐటీయూ




**జోగులాంబ గద్వాల అల్లంపూర్ . మార్చి 25** :తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడవ హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వైయస్సార్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 24 న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్ధ రాత్రి ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, చివరికి ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యులను వదలకుండా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. చలో అసెంబ్లీ సందర్భంగా మహిళలు అని చూడకుండా కర్కశంగా వ్యవహరిస్తూ పురుష పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. అరెస్టు చేసిన ఆశాలను సైతం కొన్ని చోట్ల పోలీసు స్టేషన్ కు తరలించకుండ వాహనాలలో నుంచి మధ్యలోనే ఆశాలని వదిలి వేశారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పోరాడుతున్న మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ప్రజలు కార్మికుల హక్కుల పరిరక్షణకు హామీగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం తన భూస్వామ్య విధానాలను కొనసాగిస్తూ ఉద్యమాలను నిరంకుశంగా అణచి వేస్తున్నదని విమర్శించారు .నేటి నిరసన కార్యక్రమాలు సైతం చేయకుండా పలు మండలాల్లో ఆశా వర్కర్లను అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని లేని పక్షంలో దీర్ఘ కాలం ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత ఉపాధ్యక్షులు నాగ ప్రమీల ఆశాలు పద్మ కవిత శ్రీదేవి రేణుక పాల్గొన్నారు

## కరెంటు కష్టాలు రాకుండ ముందు జాగ్రత్త తీసుకున్న 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి



**వరంగల్ జిల్లా: మార్చి. 25.**
ంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ - రవి.స్థానిక డివిజన్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ సహకారంతో వేసవి కాలంలో నూతనంగా నాలుగు ట్రాన్స్ఫర్ లని ఏర్పాటు చేసి కరెంటు కోతలతో ప్రజ లకు ఇబ్బందులు పడకుండా ముందుగా చర్యలు తీసుకోవడం జరిగింది. నూతన నాలుగు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాట్ల లో భాగంగా 100 కేవీ కెపాసిటీ ఉన్న రెండు ట్రాన్స్ఫర్లను 160కెవి పెంచి జ్యోతి కాలనీలో ఒకటి, రిలయన్స్ స్కూల్ వద్ద ఏర్పాటు చేయడానికి అదేవిధంగా 100కేవీ రెండు నూతన ట్రాన్స్ఫార్మర్లను జేఎస్ఎమ్ స్కూల్ ఎదురుంగా అదేవిధంగా నాని గార్డెన్ సమీపంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ -రవి, ప్రభుత్వ విద్యుత్ శాఖ అధికారులు ఏడి చంద్ర మోహిలి, ఏఈ సంపత్. లైన్మెన్లు సాంబయ్య. రాములు. నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక



**గుర్రంపోడు : 25**
:జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి యం.పవన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికై ప్రతిభ కనబరిచి ఈనెల 27 నుంచి 31 వరకు బీహార్ రాష్ట్రంలోని గయలో జరగబోయే 34వ సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ కు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం,పిఈటి ఆవుల చంద్ర శేఖర్,ఉపాధ్యాయులు అభినందించారు.జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి ఆటలో రాణించి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

# వర్కాల సూర్యనారాయణను సన్మానించిన గ్లోబల్ బిజినెస్ నెట్వర్క్



**ఎల్బీనగర్: మార్చు 25**
:తాను చేస్తున్న సేవలను నిరంతరం కొనసాగిస్తానని శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీయుల నిత్యా న్నదాన సత్రం అధ్యక్షులు, సంఘ సేవకులు వర్కాల సూర్యనారాయణ అన్నారు. గ్లోబల్ బిజినెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా వర్కాల సూర్యనారాయణను గ్లోబల్ బిజినెస్ నెట్వర్క్ నిర్వాహకులు కడారి శ్రీధర్ తదితరులు శాలువతో సత్కరించి షీల్డును బహూకరించారు. ఈ సందర్భంగా వర్కాల సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీశైలంలో పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ద్వారా, ఇతర సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విశేష సేవలందిస్తున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి పలు సంస్థలు తమను అవార్డులతో సత్కరించారని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# స్కూళ్లలో తప్పనిసరిగా వాటర్ బెల్: ఏపీ సీఎం



**ఆంధ్ర ప్రదేశ్ :మార్చి 24,** ఎండలు ముదిరిన నేపథ్యంలో పాఠశాలల్లో తప్పని సరిగా వాటర్ బెల్ విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్ర బాబు అధికారులను ఆదేశి ంచారు,మంచినీటిని నిత్యం అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. 'ఉపాధి హామీ కూలీలు ఉ.6 నుంచి 11 గంటల్లోపే పనులు ముగిం చుకునేలా చూడాలి. మున్సిపల్ కార్మికులకు మ.12 నుంచి సా. 4గంటల్లోపు పనులు అప్పగించొద్దు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి ?39 సీఆ ర్ విడుదల చేస్తాం' అని పేర్కొన్నారు..

# ప్రభుత్వ కళాకారుల ఆట పాట జోగులాంబ గద్వాల



**అల్లంపూరు .మార్చి 25** :జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ కుమార్, తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర ఛైర్పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ఆదేశాలు మేరకు అలంపూర్ మండలంలో కళాకారుల అవగాహనా కార్యక్రమలు.ఎండలు మండుతున్నాయినీ ప్రజలు జాగ్రత్త గా ఉండాలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలపై కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ సారథ్యంలో డి పి ఆర్ ఓ ఆరిఫుద్దిన్ అధ్యర్యంలో అలంపూర్ తహసీల్దార్ మంజుల నేతృత్వంలో అలంపూర్ మండలం ఇమాంపూర్ గ్రామం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో ప్రజలు ఎండ తీవ్రత లో జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు ఆట పాటలతో వివరించడం జరిగింది. ఆహ్లాదకరమైన గాలి కొరకు చెట్ల కింద ఉండవచ్చని, ఫ్రిడ్జినీరు కాకుండా కుండలో నీరు త్రాగాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు,కళాకారులు రమాదేవి, హజరత్, కేశవులు,స్వామి,కృష్ణ పాల్గొన్నారు.

# సంస్థాన దీశుల బావులను కాపాడండి జోగులాంబ గద్వాల అల్లంపూర్

**మార్చి 25** సోమనాద్రి రాజులు ఈ నడిగడ్డలో వేల బావులు ప్రజల కోసం తవ్వితే ఇక్కడున్న నాయకులు మాత్రం పురాతన స్థలాలను కబ్జా చేస్తూ కోట్లు కొల్లగొ డుతున్నారు.ఈ గద్వాల పట్టణం లోని అనంత ఫంక్షన్ హాల్ కు అనుకోని ఉన్న పురాతన బావిని పూడ్చి వేయడం దారుణం అని అందుకు గాను ఈ రోజు జిల్లా కలెక్టర్ . సంతోష్ వారిపై చర్యలు తీసుకోవాలని చరిత్ర కలిగిన బావులను కాపాడాలని జిల్లా అధ్యక్షుడు తపాలా రామాంజనేయులు బిజెపి నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు మాట్లాడుతూగద్వాలలో ఉన్న బావులను డీకే అరుణమ్మ హయం లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న లింగమ్మ,చొక్కమ్మ బావులను పునరుద్ధరించి అభివృద్ధిలోకి తెస్తూ,ఆ బావులను గద్వాల జాతరలో బ్రహ్మోత్సవాలకు ఉపయోగించడం జరుగుతుంది
ఎండాకాలం లో ఆ బావులలో ప్రజలు సేద తీరుతు,పిల్లలకు స్విమ్మింగ్ నేర్పిస్తూ బావులకు పునర్వైభవం తీసుకొస్తున్నారు.ఇప్పుడేమో ఇక్కడి నాయకుల అధికార పార్టీ నాయకుల అండదండలు తో కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలను కబ్జా చేయడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే బావులను కనుమరుగు చేస్తున్నారు.ఇక్కడున్న అధికారులకు పిర్యాదు చేస్తున్న వాటిపై స్పందించకపోగా కబ్జా దారులకు అండగా నిలవడం తో ఆక్రమార్కులకు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది.అక్కడున్న కొత్త బావిని పూడ్చుడానికి టిప్పర్ లతో మట్టిని తరలించి దాదాపు 90% బావిని పూడ్చివేసిన కూడా అధికారులు అటు కన్నెత్తి చూడడం లేదంటే డబ్బులు చేతులు మారుతున్నట్టు కనిపిస్తుంది.కబ్జా దారులు బావితో పాటు ఆ బావికి సంబంధించిన దాదాపు 1 ఎకరా పైగా కూడా స్థలాన్ని కబ్జా చేసి ఉండొచ్చు అనే అనుమానం కలుగుతోంది,దీనిపై కూడ రెవిన్యూ అధికారులు ఆ సర్వే నంబర్ పై సర్వే చేసి ఆక్రమణకు గురి అయిన బావిని దానికి సంబంధించిన స్థలాన్ని కాపాడి గద్వాల మున్సిపాలిటికి అప్పగించాలని జిల్లా బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది.జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆక్రమణ కు కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడి ఆ అక్రమ కబ్జా దారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని,ఆ బావిని పూడ్చుడానికి మట్టిని తరలించిన వ్యక్తులపై కేసులు చేస్తూ,మట్టిని తరలించిన టిప్పర్ లను సీజ్ చెయ్యాలని కోరుతున్నాము.లిపురావస్తు శాఖ వారితో మాట్లాడి ఇక్కడున్న పురాతనమైన కట్టడాలపై విచారణ చేయించి వాటికి సంబంధించిన నిధులతో ఇక్కడి పురాతన కట్టడాలను పునరిద్దరించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహా, కేకే రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, జిల్లా మహిళ మోర్చా నాయకురాలు స్వప్న,పార్లమెంట్ మాజీ కో కన్వీనర్ శ్యామ్ రావ్, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ,నరసింహ శెట్టి,బిజెపి సీనియర్ నాయకులు బండల పాండు,గీత రెడ్డి,డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి,పాండు,వాసు, పసుల రామకృష్ణ,నరేష్ గౌడ్,శ్రీధర్ గౌడ్, ఉన్నారు.



# ఎంపీల జీతాలు, అలవెన్స్‌లు పెంచిన కేంద్ర ప్రభుత్వం



**ఢిల్లీ మార్చి 24,** :ఎంపీల జీతం రూ.1 లక్ష నుండి రూ.1 లక్ష 24 వేలకు పెంపుఎంపీల రోజువారీ భత్యం రూ.2000 నుండి రూ.2500.. పెన్షన్లు రూ.25 000 నుండి రూ.31000 లకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయంమాజీ ఎంపీలకు పెన్షన్లు ఏప్రిల్ 2023 నుండి వర్తించనున్నట్లు తెలిపిన కేంద్రం

## మీర్ పేట మున్సిపల్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ రిలే నిరాహార దీక్ష

**మీర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు1. పసునూరి పసునూరి, చారి. అధ్యక్షులు 2 తులసి ముఖేష్ ముదిరాజ్**



**:రంగారెడ్డి** జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులు విపరీతంగా పెంచి గృహ యజమానులను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారని ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమిషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేని కారణంగా గురువారం నాడు అనగా ఈనెల 27వ తేదీ మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నాకు భారతీయ జనతా పార్టీ పిలుపు ఇస్తుందని ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు మహిళలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని. ఇంటి టాక్సను తగ్గించేంతవరకు ఈ పోరాటం ఆగదని బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి గారు. మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ గారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ గారు. మాజీ ప్రజా ప్రతినిధులు ఏ భీమ్రాజ్. ఎడ్ల మల్లేష్ ముదిరాజ్. గౌరీ శంకర్. గాజుల మధు. గడ్డం జగన్. స్థూల ప్రభాకర్. సిద్ధల శ్రీనివాస్ యాదవ్. ధ్యాసని తిరుపతిరెడ్డి. శ్యాంసుందర్. సత్తయ్య.మల్లికార్జున్. సుధాకర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## బాల కిష్టాపురం లో ఆయిల్ ఫామ్ ను సందర్శించిన అధికారులు

**బాల కిష్టాపురం ఆయిల్ ఫామ్ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి జిల్లా ఆత్మకూరు మార్చి 25:** ఆత్మకూరు మండల పరిధిలోని బాల కిష్టాపురం గ్రామ సమీపంలోని 50 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేసుకున్న లక్ష్మీకాంత్ రెడ్డి క్షేత్రాన్ని ఆయన సందర్శించారు రైతు సాగులో పాటిస్తున్న పద్ధతుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ తాసిల్దార్ చాంద్ భాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బాల్య వివాహాలు అరికట్టాలి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత

**బాల్య వివాహాలు అరికట్టాలి**

**శ్రీమతి ఎం ఆర్ సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి**






**వనపర్తిజిల్లా ఆత్మకూర్ మార్చి25:**అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ఏర్పాటుచేసిన చేనేత కార్మిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత చేనేత కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల వారి శారీరిక మానసిక సమస్యలు వస్తాయని ఆమె అన్నారు ఉమ్మడి కుటుంబాల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని కాబట్టి చిన్న చిన్న తగాదాలు వలన భార్యాభర్తలు అన్నదమ్ములు విడిపోకూడదని వారు కోరారు

## పరిగి పట్టణంలో శ్రీ సత్య హరిచంద్ర వీధి నాటక ప్రదర్శన



**వికారాబాద్ జిల్లా మార్చి 25 పరిగి :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో మార్చి 26 బుధవారం రాత్రి శ్రీ వీరాంజనేయ నాట్య కళామండలి ఆధ్వర్యంలో శ్రీ సత్య హరిచంద్ర వీధి నాటకన్ని ప్రదర్శిస్తున్నట్టు కళా మండలి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటి ఈ సమాజంలో వీధి నాటక ప్రదర్శనలు కనుమరుగవుతున్నాయి దీనిలో భాగంగానే ఈ మధ్యకాలంలో చాలా గ్రామాలలో వీధి నాటకాలు ప్రదర్శిస్తూ పాత రోజులు గుర్తుకు చేస్తున్నారు. దీనిలో భాగంగానే శ్రీ వీరాంజనేయ నాట్య కళామండలి ఆధ్వర్యంలో శ్రీ సత్య హరిచంద్ర వీధి నాటకాన్ని ప్రదర్శించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ నాటక ప్రదర్శనను వీక్షించేందుకు పరిగి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రహణ ప్రజలు భయతను పాల్గొనాలని వారు కోరారు.

# జీవితాన్ని ప్రేమించండి - మత్తును దూరంగా ఉంచండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రంగారెడ్డి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీ శశిధర్ రెడ్డి**

**రంగారెడ్డి :** జిల్లా న్యాయ సేవాసంస్థ, రంగారెడ్డి మరియు లయన్స్ ఇంటర్నేషనల్ వారి అధ్వర్యం లో సరూర్నగర్ ఇన్డోర్ స్టేడియం లో మాదక ద్రవ్యాల మీద ప్రైవేట్ స్కూల్ విద్యార్థులతో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసారు. ఇట్టి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ "ఇష్టమైన పదార్థాలు తింటాం సంతోషంగా అనిపిస్తుంది నచ్చిన సంగీతం వింటాం మదినిండా ఉల్లాసం నిండుతుంది సరిగ్గా మాదకద్రవ్యా లు కూడా ముందు ఇలాగే ఉరుస్తాయి ఆనందం సంతోషం ధైర్యం ఆత్మవిశ్వాసం వంటి భావనలు పెద్ద ఎత్తున ప్రేరేపించి ఆనంద డోలికల్లో తేలాడేలా చేస్తాయి కానీ అంతటితోనే ఆగిపోవు వీటి ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనతో కుదిపేస్తాయి, తిరిగి తీసుకునేంత వరకు అది పెద్ద మొత్తంలో తరచుగా తీసుకునేంతవరకు కుదురుగా నిలబడనీయవు ఇలా క్రమంగా మనసును మనిషిని పూర్తిగా లోబరుచుకుంటాయి. ఈ మాదక ద్రవ్యాలు ప్రవర్తనను నడవడికను పూర్తిగా దెబ్బతీసి భవిష్యత్తు మొత్తాన్ని అంధకారంలోకి నేడుతాయి. మాదకద్రవ్యా లు మానసికంగానే కాదు శారీరకంగాను తీవ్ర ప్రభావం చూపుతాయి చాలామంది వీటిని మొదట్లో తక్కువ మోతాదు తోనే ఆరంభిస్తారు ఈ దశలో మనసులో ఒక రకమైన ఉల్లాసం పుట్టుకొస్తుంది ఆందోళన తొలగిపోయి ఆత్మవిశ్వాసం ధైర్యం లభించినట్టు అనిపిస్తుంది. ప్రభుత్వం మాదకద్రవ్యాల నియం త్రణ కోసం కఠినమైన చట్టాలు అమలు చేస్తోంది. మత్తు పదార్థా ల తయారీ, సరఫరా, వినియోగం కఠినంగా నిషేధించబడింది. విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు: మాదకద్రవ్యాల ప్రాబల్యంపై అవగాహన కలిగి ఉండాలి, పిల్లలు, యువత సరైన మార్గంలో ప్రోత్సహించాలి,




సరైన స్నేహితులను ఎన్నుకోవడం ముఖ్యం, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం పెంచుకోవాలి". ఇట్టి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి డాక్టర్ పట్టాభి రామారావు గారు మాట్లాడుతూ "మాదకద్రవ్యాలు మన ఆరోగ్యానికే కాకుండా సమాజానికి దేశానికి కూడా అపాయాన్ని కలిగించే ప్రమాదకరమైన పదార్థాలు ఇవి తాగడం పీల్చడం తీసుకోవడం వలన వ్యక్తి శారీరకంగా మానసికంగా దెబ్బతింటా డు మత్తుమందుల అలవాటు ఒకసారి వస్తే దాని నుండి బయటపడడం చాలా కష్టం. మత్తు పదార్థాలు ఆరోగ్యపరంగా వాడకం వల్ల గుండె కాలేయం మెదడు ఊపిరితిత్తులు తీవ్రంగా ప్రభావితం అవుతాయి వ్యసనానికి బానిస అయిన వ్యక్తి క్రమంగా తన ఆరోగ్యాన్ని కోల్పోతాడు అలాగే కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి సామాజిక సమస్యలు డ్రగ్స్ వాడేవారు నేరాల్లో పాల్పడే అవకాశం పెరుగుతుంది దొంగతనాలు హింసాత్మక చర్యలు హత్యలు వంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతాయి ఇట్టి మత్యపార్థాలు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి విద్యార్థులు యువతీ యువకులు మాదకద్రవ్యాల బారిన పడితే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది. ఇట్టి కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథి తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ శ్రీ సందీప్ శాండిల్య ఐపీఎస్ గారు మాట్లాడుతూ " పిల్లలకు స్వాతంత్రం ఇవ్వడమే కాదు దాన్ని వాళ్ళు ఎలా వినియోగించు కుంటున్నారనే దానిపై తల్లితండ్రులు కచ్చితంగా దృష్టి పెట్టాలి. పిల్లలు ప్రపంచాన్ని చూసి నేర్చుకుంటారని అనుకోవడంలో తప్పులేదు కానీ యుక్త వయసులో బాధ్యత రాహిత్యం ఎక్కువ అని సంగతి గుర్తించాలి. చూసిన ప్రతిదానికి ఆకర్షతులయ్యాయి ఈ వయసులో మంచికన్నా చెడు విషయాలే ఎక్కువగా నేర్చుకునే అవకాశం ఉంది కాబట్టి ఏది మంచి ఏది చెడు అని పిల్లలకు విడమర్చి చెప్పాలి. పిల్లలను ఒక గంట కనిపెడుతూ వారి హావీల ను గమనిస్తుండాలి మాదకద్రవ్యాలు అలవాటు తొలిదేశలోనే పసిగడితే చాలావరకు మాన్పించవచ్చు ఎందుకంటే అప్పటికి పిల్లలకు మొండి వైఖరి అలవాడదు ఏదో తెలియక చేసావులే హైందెదో అయింది ఇకపై మంచిగా ఉండడం నేర్చుకో అని చెప్తే తేలిగ్గా వింటారు తల్లితండ్రులు తమ పిల్లలకు కొన్ని బాధ్యతలు అప్పగించాలి ఇంటి పరిస్థితులు తెలియజేయాలి అంత ఖర్చు పెట్టి ఎందుకు చదివిస్తున్నాము వారి జీవిత లక్ష్యం ఏంటో తెలుసుకునేలా చేయాలి. గొంతెమ్మ కోరికలు కోరితే వాటిని తీర్చడం తమ వల్ల కాదని సున్నితంగా నస చెప్పాలి లేదు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకుంటే కోరినవి ఇప్పిస్తామని దీర్ఘకాల లక్ష్యాలను విధించాలి. అలాగే స్నేహితులతోనూ అప్పుడప్పుడు మాట్లాడుతూ పిల్లల తీరుతెన్నులను పసిగడుతుండాలి పిల్లల ఇష్టం అని తెలుసుకోవడం కీలకమే ఉదాహరణకు ఇంజనీరింగ్ ఇష్టమైన వారిని మెడిసిన్లో చేర్పిస్తే తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతారు ఇలాంటి సమయంలో ఏమాత్రం అవకాశం ఉన్న చెడు మార్గాల వైపు మళ్ళీ అవకాశం ఉంది ప్రస్తుతం సమాజం బాగా మారిపోయింది మొబైల్ ఫోన్లు వంటి వస్తువులపై వ్యామోహం పెరిగింది. కనుక తల్లితండ్రులు కూడా తమ పిల్లలపై దృష్టి పెట్టడం ద్వారా ఈ మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి కొంత వరకు బయటపడవచ్చు. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు గారు, లయన్స్ డిస్టిక్ గవర్నర్ గంప నాగేశ్వరరావు గారు ,మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ రాజి రెడ్డి గారు, మల్టిపుల్ లియో కోఆర్డినే టర్ శ్రీనివాస్ రెడ్డి గారు, పానసీయ విద్యాసంస్థల డైరెక్టర్ వసుధ గారు వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని పిల్లలకు అందించారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 2500మంది స్కూలు పిల్లలు మరియు న్యాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఘనవిజయం చేసినందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ శ్రీదేవి గారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# అవగాహన లేని భూ సర్వేయర్ల సర్వేలతో అవకతవకలు

**కాసులకు అలవాటు పడి లైసెన్సులు లేకుండా భూ సర్వేలు**
**అవగాహన లేని సర్వేతో రైతుల ఆందోళన**
**లైసెన్సులు లేని సర్వేయర్ల పై చర్యలు తీసుకోవాలి**
**రాష్ట్ర హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా మార్చి 25 పరిగి :** లైసెన్సులు లేకుండా అవకతవకలతో కూడిన భూ సర్వేలు చేస్తూ... కాసులు దండుకుంటున్న ప్రయివేట్ సర్వేయర్లు,సర్వే అనంతరం తప్పుడు రిపోర్ట్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. భూ కొలతల విషయంలో సమస్యలు తలెత్తి రైతులు,దాడులకు పాల్పడిన ఘటనలు చాలానే ఉన్నాయి వికారాబాద్ జిల్లాలో వచ్చీరాని సర్వేలతో భూ సర్వేలు నిర్వహించి తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. అవగాహన లేని కొందరు సర్వేయర్లపై జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చట్టపరమైనా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అక్రమ భూసర్వే లావాదేవీల కోసం చుట్టుపక్కల ఉండే భూ యజమానుల అనుమతి లేకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు నిర్వహిస్తూ తప్పుడు సర్వే రిపోర్ట్స్ ఇస్తూ. .వివాదాలకు కారణమవుతున్నారు. అర్హతలు లేని వ్యక్తులు సర్వే నిర్వహించడం వల్ల అనుచితమైన సర్వే డేటా రికార్డు అవుతుంది. దింతో సర్వే మ్యాప్స్ లో పొరపాట్లు ఏర్పడి భూ వివాదాలు పెరుగుతున్నాయి. అని ఆయన అన్నారు.

**లైసెన్స్ లేని సర్వేయర్లతో ప్రభుత్వనికి నష్టం**

లైసెన్స్ లేకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ అధికారుల అనుమతితో అక్రమంగా భూసర్వే నిర్వహిస్తున్నారు. అనంతరం సర్వే పూర్తి అయింది అంటూ తప్పుడు రిపోర్ట్స్ ఇచ్చి రైతుల నుండి పెద్ద మొత్తాన డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ సర్వేయర్లు సైతం వీరితో కుమ్మక్కై డబ్బులు ఇచ్చేవారికి అనుకూలంగా సర్వే రిపోర్ట్ మారుస్తూ అధికారిక డేటాను లీక్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేకూరుస్తున్నారు.

**లైసెన్స్ లేని భూసర్వేయర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

భూ సర్వే సేవలు అందించడానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ తప్పనిసరి పొంది ఉండాలి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి భూసర్వే సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరచాలి. ఆన్లైన్ భూ సర్వే సర్టిఫికేట్ ధృవీకరణ వ్యవస్థ ప్రవేశ పెట్టాలన్నారు. భూసర్వే సేవల కోసం ప్రజలు అధికారిక వెబ్సైట్లు గుర్తింపు పొందిన సంస్థల సేవలను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. లైసెన్స్ లేని భూసర్వేయర్ల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం,భూ యజమానులు, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేయాలి. అధికారిక భూ సర్వే



వ్యవస్థను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా భూ వివాదాలను నివారించవచ్చు. ప్రభుత్వం వెంటనే స్పందించి భూ సర్వే ప్రక్రియలో పారదర్శకతను తీసుకురావాలి. ప్రభుత్వం తో అనుమతి ఉన్న సర్వేయర్లతో సాంకేతిక పరిజ్ఞానంతో భూముల సరిహద్దులు స్పష్టంగా నమోదు చేయాలి. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి సమస్యపై త్వరలోనే సిసిఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ ను సైతం కలుస్తామని ఆయన తెలిపారు.

# కొడంగల్ లో రెచ్చిపోతున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

**ధర్నాలు చేసిన బిఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు**
**కాంగ్రెస్ నాయకులు ధర్నా చేస్తే ఏ కేస్ లేదు**
**రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకలకు ఓ న్యాయం ప్రతిపక్ష నాయకులకు ఓ న్యాయమా**
**తిరుపతి రెడ్డి తీరు పై మండి పడ్డ బిఆర్ఎస్ నాయకులు**



**వికారాబాద్ జిల్లా మార్చి 25 కొడంగల్ :** గత వారం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి,ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడానికి ఖండిస్తూ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి సీఎం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి, 15 మంది బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి అధికార మదంతో రెచ్చిపోతున్నాడు అంటూ బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఆ మరుసటి రోజే కాంగ్రెస్ నాయకులు సైతం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కేసీఆర్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దిష్టిబొమ్మలను కూడా దహనం చేశారు. మరి వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదంటూ పోలీసులను ప్రశ్నించారు. ఇట్టి విషయంపై మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులపై సైతం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే కొడంగల్ నియోజకవర్గంలో మాత్రం హోమ్ మినిస్టర్ల వ్యవహరిస్తున్నాడు అతని సోదరుడు తిరుపతిరెడ్డి,పోలీస్ వ్యవస్థని తన అరచేతిలో పెట్టుకుని రౌడీయిజాన్ని చేపడుతున్నాడంటూ బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఏ హోదాలో ఉన్నాడని పోలీసులు తిరుపతిరెడ్డికి గులాంగిరి చేస్తున్నారంటూ బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ధర్నాలు చేసింది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే కాదు..కాంగ్రెస్ నాయకులు సైతం ధర్నాలు చేపట్టి హంగామా చేశారు మరి వారిపై కేసులు ఎందుకు పెట్టలేదు అంటూ ప్రశ్నించారు. అంటే రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులకు ఓ న్యాయం ప్రతిపక్ష నాయకులకు అన్యాయమా అంటూ. భూతాన్ని పోలీసు వ్యవస్థను ప్రశ్నించారు. మా ఫిర్యాదును స్వీకరించిన దౌల్తాబాద్ పోలీసులు వెంటనే కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయాలన్నారు లేనియెడల రాష్ట్ర డిజిపిని హైకోర్టును ఆశ్రయించి కొడంగల్ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వారికి వివరిస్తామని వారు తెలిపారు. ప్రజలకు ప్రజాపాలనని చెప్తూనే కొడంగల్ లో రౌడీ పాలన చేపడుతున్నారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్ ముదిరాజ్ వైసిపి మైపాల్ రెడ్డి ఎంపీటీసీ కేశవరెడ్డి మాజీ సర్పంచులు శిరీష రమేష్ తోక ఆశప్ప అశోక్ భీములు సంతోష్ కుమార్ బాలరాజ్ రమేష్ హనుమంత్ కృష్ణ మంజులల్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**:శంకరపట్నం/ మార్చి 25:**ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబా దులో శాంతియుత ధర్నాకు పిలుపునివ్వగా ఆశ వర్కర్లను సోమవారం అక్రమ అరెస్టు చేశారు. నిరసనగా మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశ కార్యకర్తలు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కనీస వేతనం 18 వేల రూపాయలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈ ఎస్ఐ, సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆర్.రాజమణి, ఉపాధ్యక్షురాలు పి.లలిత, ఆశ లు సుజాత,లక్ష్మీ,స్వప్న, కోమల,లత,పుష్ప తదితరులున్నారు.

## వివోఏల ముందస్తు అరెస్ట్...




**శంకరపట్నం/మార్చి 25:** శంకరపట్నం మండలానికి చెందిన వివోఏలు అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండగా ముందస్తుగా కేశవపట్నం పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండగా మండలంలోని వీవోఏ లను అరెస్టు చేసి కేశవపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివోఏ లు ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**వెంకటాపూర్ మార్చి 25** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని తహ శీల్దార్ గిరిబాబుఅన్నారు.మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూపవిత్ర రంజాన్ మాసం లో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని,అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు.పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్పవిషయం అన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు.ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఇస్మాయిల్, కరీము, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# పంట చేను ధ్వంసం



**ములుగు ప్రతినిధి మార్చి 25** వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామ శివారులో మచ్చాపూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆరు ఎకరాల మొక్కజొన్న పామాయిల్ పంటను ధ్వంసం చేశారు వివరాలుకెళ్తే ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన తైలం గౌతం సాగర్ భూమిని లింగాపూర్ కు చెందిన ధరమ్ సోప్ దేవేందర్ దంపతులు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు భూ యజమానికి మచ్చాపూర్ గ్రామంలో కొంతమంది వ్యక్తులతో ఉన్న భూ వివాదంలో పంట ధ్వంసం చేశారు

# సిఐటియు & ఐకెపి వివో లకు ఎలాంటి సంబంధాలు లేవు

**ధర్నా వారిదే మేము ప్రభుత్వానికి సంబంధించిన వారిమీ**
**ఐకెపి అధ్యక్షురాలు శేట్టి మంజుల**



**ములుగు ప్రతినిధి మార్చి 25** సిఐటియు నాయకుల ధర్నాకు ఐకెపి లో పనిచేస్తున్న వివోఏలకు ఎలాంటి సంబంధాలు లేవు అని ఐకెపి వివో ఎలా అధ్యక్షురాలు రాష్ట్ర సహాయ కార్యదర్శి శెట్టి మంజుల అన్నారుఆమె మాట్లాడుతూ మంగళవారం ఉదయం పోలీసు వారు సిఐటియుల ధర్నా ఉన్నందున వివోఏలను అరెస్టు చేశారు కానీ మాకు సిఐటియు వారి తోటి ఎలాంటి సంబంధం లేదు. ప్రభుత్వానికి మాకు సంబంధం ఉంటుందని అన్నారు మా వేతనాల కొరకు మేమందరం లెటర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాము 26,000 వేతనం ఇవ్వాలని ఇంతకుముందే మేము ప్రభుత్వానికి లెటర్ ద్వారా అందజేశాము కానీ సిఐటియు వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి స్వామి కోశాధికారి ఆర్ శారద ఉపాధ్యక్షురాలు కే స్రవంతి సహాయ కార్యదర్శి వి వసంత కార్యదర్శులు ఈ రవీందర్ కె రమాదేవి శ్రీలత దామసాని పద్మ సాద రాజ ప్రమీల ఎండి యాకుబి

# మేని మెరుపులకు బ్రోకలీ

బ్రోకలీ తింటే ఆరోగ్యానికి మంచిదని తెలుసు.కానీ ఇది చర్మ సంరక్షణకు కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్.చర్మం మీద ముసలితనం గుర్తులను పోగొట్టి సహజ కాంతితో మెరిసేలా చేస్తాయని అంటున్నారు.

**చర్మ ఆరోగ్యానికి...**వయసు పెరుగుతున్నప్పుడు సహజంగానే చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. దీంతో చర్మం కుంచించుకుపోయి ముడతలు ఏర్పడుతుంటాయి.వీటిని నివారించిచర్మం బిగుతుగా మారాలంటే కొల్లాజెన్ కావాలి. దీన్ని బ్రోకలీలోని సి విటమిన్ ఉత్పత్తి చేస్తుంది. అందుకే రెండు రోజులకు ఒకసారి బ్రోకలీని ఆహారంలో చేర్చుకోవడం మంచిది.బ్రోకాలీని తినడం వల్ల శరీరానికి సల్ఫోరాఫేన్ అనే యాంటీ ఆక్సిడెంట్ లభిస్తుంది. ఇది చర్మాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వాపుల నుంచి కాపాడుతుంది. చర్మ కణాలను నాశనం చేసే ఫ్రీ రాడికల్స్‌పై పోరాడుతుంది. బయటికి వెళ్లినప్పుడు ఎండలోని అతినీలలోహిత కిరణాల వల్ల చర్మానికి హాని కలగకుండా రక్షణ పొరలను ఏర్పరుస్తుంది.బ్రోకలీని తరచూ తింటూ ఉంటే శరీరానికి కావాల్సినంత ఎ విటమిన్ లభిస్తుంది. ఇది చర్మం మీద మృతకణాలను తొలగించి కొత్తవాటిని ఉత్పత్తి చేస్తుంది. చర్మం పొడిబారడాన్ని నివారిస్తుంది. దీంతో చర్మం తేమగా, మృదువుగా ప్రకాశిస్తుంది.

**ముఖ సౌందర్యానికి...**స్టవ్ మీద గిన్నె పెట్టి ఒక కప్పు బ్రోకలీ ముక్కలు వేసి తగినన్ని నీళ్లు పోసి మెత్తగా ఉడికించాలి. తరవాత ఈ మిశ్రమాన్ని చల్లార్చి చెంచాతో గుజ్జులా మెదపాలి. ఇందులో ఒక చెంచా తేనె వేసి కలపాలి. ఈ పేస్టుని ముఖమంతా పట్టించాలి. పావుగంటసేపు ఆరిన తరవాత ముఖాన్ని మంచినీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే ముఖం మీద చర్మం తేమతో నిండి ఛాయగా మెరుస్తుంది.ఈ మిశ్రమంలో తేనెకు బదులు ఒక చెంచా ఓట్‌మీల్ వేసి కలిపి ముఖానికి రాస్తే దురద, మంట లాంటివి తగ్గుతాయి.ఒక గిన్నెలో రెండు చెంచాల బ్రోకలీ గింజల నూనె తీసుకోవాలి. దీన్ని వేళ్లతో అద్ది ముఖమంతా రాయాలి. నుదుటి మీద అలాగే కళ్లు, ముక్కు, పెదవుల చుట్టూ ఈ నూనెతో మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. వారానికి ఒకసారి ఇలా చేస్తే ముఖం మీద ముడతలు తగ్గుతాయి.మిక్సీ గిన్నెలో అరకప్పు బ్రోకలీ మొలకలు వేసి ఒక కప్పు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి.ఈ మిశ్రమాన్ని గిన్నెలోకి వడబోసి రసాన్ని సిద్ధం చేసుకోవాలి. ఇందులో దూది వుండను ముంచి దానితో ముఖమంతా అద్దాలి. పది నిమిషాలు ఆరాక చల్లని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

# పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించవద్దు

**పరిమితికి మించి తరలిస్తున్న వాహనాదారులకు కౌన్సిలింగ్. ఇచ్చి పెనాల్టీ వేయడం జరిగింది.**
**ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్**





**ఏటూరు నాగారం మార్చి 25** పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు ప్రయాణించవద్దని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి. హనుమాన్ నాగర్ ప్రాంతంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు. వ్యవసాయ కూలీలను ఆటో. మ్యాజిక్. ట్రాలీ లలో తరలిస్తూ ఉండడంతో వాహన డ్రైవర్లు .యజమానులు కూలీలకు ప్రయాణికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు వాహనాలకు పెనాల్టీ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాదారులు పరిమితికి మించి కూలీలను ప్రయాణికులను తరలిస్తే ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు వ్యవసాయ కూలీలను అధికలోడుతో ఎక్కించడం ద్వారా జరిగే అనర్ధాలు ప్రమాదాలను వివరించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని. డ్రైవర్లు మద్యం సేవించకూడదని. తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాహనాల తనిఖీలో భాగంగా ఆవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు



ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు





**ములుగు ప్రతినిధి మార్చి 25** అధికారుల ఉత్తర్వుల మేరకు ఉదయం 5 గంటల సమయంలో డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా %ూ25%0759 నెంబర్ గల అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్ లో 12 ఆవులు TS25T9402 అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్ తనిఖీ చేయగా 7 ఆవులు 7 ఎద్దులు మొత్తం 14 పశువులు బంధించి ఉన్నాయి .ఇట్టి వెహికల్స్ లో ఒక వెహికల్ లో ఇద్దరు ఒక డ్రైవర్,అట్టి పశువుల ఓనర్ ఉండగా రెండవ వెహికల్ లో ఒక డ్రైవర్ కమ్ ఓనర్ ఉండగా అట్టి ముగ్గురు వ్యక్తుల పైన రెండవ వాహనం లో ఉన్న పశువుల ఓనర్ మొదటి వెహిల్ ఓనర్ ల పైన కూడా మొత్తం 5 గురు వ్యక్తులపైన కేసు నమోదు చేసి అట్టి పశువులను గోశాలకు తరలించడం జరిగింది.పై వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ విధంగా ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

# వాట్సాప్‌లో కొత్తగా ఐదు ఫీచర్స్..! అవేంటో మీకు తెలుసా..?

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది వినియోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్. మెటా యాజమాన్యంలోని ఈ యాప్‌కు కోట్లాది మంది యూజర్లు ఉన్నారు. ఈ క్రమంలో యూజర్ల ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగుపరిచేందుకు ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది వినియోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్. మెటా యాజమాన్యంలోని ఈ యాప్‌కు కోట్లాది మంది యూజర్లు ఉన్నారు. ఈ క్రమంలో యూజర్ల ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగుపరిచేందుకు ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంది.గోప్యత, భద్రతను మెరుగుపరిచేందుకు కంపెనీ అప్‌డేట్స్ ను తీసుకువస్తుంది. తాజాగా వాట్సాప్ కొత్తగా ఐదు ఫీచర్స్‌ను తీసుకువచ్చింది. ఈ ఫీచర్స్ యాప్‌ని మరింత సౌకర్యవంతంగా మార్చనున్నాయి. గత కొద్ది నెలలు అనేక ఫీచర్స్‌ను వాట్సాప్ టెస్ట్ చేస్తుంది. పలు ఫీచర్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. అవేంటో తెలుసుకుందాం పదండి..!

**వాట్సాప్‌లో నచ్చిన థీమ్..**

వాట్సాప్‌లో యూజర్లు తమకు నచ్చినట్లుగా కస్టమైజ్ చేసుకునేందుకు.. చాటింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇంప్రూవ్ చేసేందుకు 'చాట్ థీమ్' స్పెసిఫికేషన్‌ను కంపెనీ లాంచ్ చేసింది. దాంతో యూజర్లు నచ్చిన కలర్‌లో చాట్‌ను సెట్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. మొన్నటి వరకు చాట్ స్క్రీన్ థీమ్ కేవలం ఒకే రంగులో అందుబాటులో ఉండగా.. అవతలి యూజర్స్ పంపే సందేశాలు కేవలం వైట్ కలర్‌లో కనిపించేవి. యూజర్ సెండ్ చేసే మెసేజ్‌మాత్రం గ్రీన్ కలర్‌లో ఉండేవి.. మిగతా ప్లాట్‌ఫామ్స్‌లో ఇలాంటి చాట్ థీమ్స్ మార్చుకునే అవకాశం ఉండేది. తాజాగా వాట్సాప్ సైతం కస్టమైజ్డ్ ఫీచర్‌ను యూజర్లకు అందుబాటులోకి వచ్చింది.

**నోటిఫికేషన్స్‌ని నియంత్రించొచ్చు..**

వాట్సాప్‌లో చాలామందికి కుప్పలు తెప్పలుగా సందేశాలు వస్తుంటాయి.చాలామంది వాటిని చదవకుండా అలాగే వదిలేస్తుంటారు. యూజర్లు చదవని మెసేజ్ మెసేజ్‌లకు సంబంధించిన నోటిఫికేషన్ డాట్ కారణంగా చిరాకుప్డుతుంటారు. చదవకుండా వదిలేసిన మెసేజ్ సమస్యను అధిగమించేందుకు వాట్సాప్ క్లియర్ చాట్ నోటిఫికేషన్ ఫీచర్‌ను జోడించింది. యూజర్లు నోటిఫికేషన్ సెట్టింగ్స్‌కు వెళ్లి తమకు నచ్చినట్లుగా నోటిఫికేషన్స్‌లో మార్పులు చేసుకునేలా వీలు కల్పించింది.

**ఫిల్టర్స్‌లో చాట్ కౌంటర్..**

వాట్సాప్ గతేడాది చాట్ ఫిల్టర్‌ను పరిచయం చేసిన విషయం తెలిసిందే. దాంతో మెసేజ్‌లను నిర్వహించడం సులభతరం చేసింది. తాజాగా వాట్సాప్ ఈ ఫీచర్‌కు చాట్ కౌంటర్ ఫీచర్‌ను జోడించింది. దాంతో యూజర్లు చాట్ ఫిల్టర్‌లో ఎన్ని మెసేజ్‌లు చదవనివి ఉన్నాయో నేరుగా తెలుసుకోవచ్చు. తద్వారా ఏదైనా ముఖ్యమైన మెసేజ్‌ను మిస్‌కాకుండా ఉంటుంది.

**వాట్సాప్, వీడియో ప్లేబ్యాక్ వేగం సర్దుబాటు..**

యూజర్లు చాలాకాలంగా ఎదురుచూస్తున్న వీడియో ప్లేబ్యాక్ స్పీడ్ సర్దుబాటు ఫీచర్‌ను వాట్సాప్ విడుదల చేసింది. గతంలో ఈ ఫీచర్ వాయిస్ నోట్స్ కోసం మాత్రమే అందుబాటులో ఉండేది. కానీ, ప్రస్తుతం యూజర్లు 1.5%లేదంటే.. 2% వేగంతో వీడియోలను కూడా చూడవచ్చు. వాట్సాప్‌లో షేర్ చేసిన వీడియోలను త్వరగా చూడాలనుకునే యూజర్లు




ప్రత్యేకంగా ఉపయోగపడుతున్నది.

**హోమ్ స్క్రీన్‌కు మెటా ఏఐ విడ్జెట్..**

వాట్సాప్‌లో మెటా ఏఐ చాట్‌బాట్‌ను వాట్సాప్ పరిచయం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఏఐని మరింత లోతుగా అనుసంధానిస్తున్నది. యూజర్లు ఇప్పుడు వారి ఫోన్ హోమ్ స్క్రీన్‌కు మెటా ఏఐ విడ్జెట్‌ను జోడించొచ్చు. WhatsApp AI చాట్‌బాట్‌కు ఇన్‌స్టంట్ యాక్సెస్ ఇస్తుంది. ఇందు కోసం పర్సనలైజేషన్ ఓపెన్ చేసి.. విడ్జెట్ కేటగిరిలోకి వెళ్లాలి. అందులో హోమ్ స్క్రీన్‌కు Meta AI విడ్జెట్‌ను జోడించుకోవచ్చు. దాంతో కేవలం ఒకే ఒక్క ట్యాప్‌తో Meta AI చాట్‌బాట్ ఓపెన్ అయ్యి.. యూజర్లు సహాయం అందిస్తుంది.

# వంతారా ఎంతో వింతేరా..!

చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుం టారు.అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్య ప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా%'% మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%'%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు.అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్అడవి చుక్క అని అర్థం!వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభి న్నప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి అంతేకాదు, అంత రించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి,కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తు న్నాయి .గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం,వేట,స్మగ్లింగ్‌లాంటి రకరకాల ప్రమాదా లకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యల తో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్ష ణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయా లను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా,సాధు జంతువులా,సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు.వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసు కునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజు ల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు.

# నేడు గిల్ శ్రేయస్ లకు అగ్ని పరీక్ష

అహ్మదాబాద్ : పంజాబ్ కింగ్స్ జట్టు మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ ఈ రోజు రాత్రి 7.30 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ లో నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరగనుంది. రెండు జట్లు తమ తొలి మ్యాచ్ ఆడనున్న తరుణంలో అందరి దృష్టి జట్ల ప్లేయింగ్-11పైనే ఉంటుంది.శ్రేయస్ అయ్యర్ ను ఈ సారి కోల్‌కతా ఫ్రాంచైజీ నిలుపుకోలేదు. శ్రేయస్ అయ్యర్ ను వేలంలో పొందాలని ప్రయత్నించారు కానీ పంజాబ్ కింగ్స్ శ్రేయస్ కోసం పోరాడి రూ. 26.75 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. భారత జట్టు వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ కెప్టెన్సీ వహిస్తున్న గుజరాత్ టైటాన్స్ తో పంజాబ్ కింగ్స్ తలపడనుంది. గిల్ వరుసగా రెండో సీజన్ టైటాన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సారి గుజరాత్ జట్టు చాలా మారిపోయింది. అందువల్ల ప్లేయింగ్-11ను ఎంచుకోవడం అంత సులభం కాదు.ఇక పంజాబ్ జట్టు ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ను జట్టులో ఉంచుకుంది. అతను ఓపెనర్ పాత్రలో కనిపించవచ్చు. అతనితో పాటు జోష్ ఇంగ్లిస్ ఇన్నింగ్స్ ను ప్రారంభించే అవకాశం ఉంటంది. పంజాబ్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ ఇంగ్లిస్ ను చాలా ఇష్టపడతాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మూడో స్థానంలో రావచ్చు లేదు నేహాల్ వధేరాను కూడా పంపే అవకాశం ఉంటుంది. శ్రేయస్ అయ్యర్ భారత్ తరపున నాలుగో స్థానంలో




ఆడుతున్నాడు. కాబట్టి నాలుగో స్థానంలో వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. మార్కస్ స్టొయినీస్ పంజాబ్ కు తిరిగి వచ్చాడు. అతను ఆల్ రౌండర్ గా జట్టులో ఆడటం ఖాయం. గ్లెన్ మ్యాక్స్ వెల్ కూడా పంజాబ్ జట్టులోకి తిరిగి వచ్చాడు. శశాంక్ సింగ్ కూడా ఆడుతున్నాడు. అతన్ని ఫ్రాంచైజీ నిలుపుకుంది. బౌలింగ్ విషయానికొస్తే.. ఈ జట్టులో ఇద్దరు అత్యుత్తమ ఎడమ చేతి వాటం ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఇందులో ఒకరు భారత పేసర్ అర్ష్ దీప్ సింగ్.. మరొకర్ దక్షిణాఫ్రికాకు చెందిన మార్కో జాన్సెన్. ఐపీఎల్ లో తన స్పిన్ తో సంచలనం సృష్టించిన లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ స్థానం కూడా ఖాయం అయింది. హర్‌ప్రీత్ బ్రార్ ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా జట్టులో ఉంటాడు.ఈ సీజన్ లో గుజరాత్ జట్టు చాలా మారిపోయింది. అద్భుతమైన బ్యాటర్ జోస్ బట్లర్ గుజరాత్ జట్టులోకి వచ్చాడు. రాజస్థాన్ తరఫున ఆడిన సమయంలో బట్లర్ విస్ఫోటక బ్యాటింగ్ ను మనం మరిచిపోలేం. జోస్ బట్లర్ కెప్టెన్ గిల్ తో కలిసి ఓపెనింగ్‌కు రావడం దాదాపు ఖాయం. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఉన్నాడు. ఈ సీజన్ లో గుజరాత్ తరఫున గ్లెన్ ఫిలిప్స్ నాలుగో స్థానంలో కనిపించవచ్చు. రాహుల్ తెవాటియా ఐదో స్థానంలో వచ్చే అవకాశం ఉంది. అయితే వాషింగ్టన్ సుందర్, రషీద్ ఖాన్ స్పిన్ విభాగానికి బాధ్యత వహిస్తారు. సాయి కిషోర్ కూడా వారికి మద్దతు అందిస్తాడు. ఫాస్ట్ బౌలింగ్ బాధ్యత కగిసో రబాడ, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ త్రయంపై ఉంటుంది. అయితే ఈ రెండు జట్లు బలంగా ఉన్న నేపథ్యం మ్యాచ్ రసవత్తరంగా మారనున్నట్లు తెలుస్తోంది.పంజాబ్ కింగ్స్: శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(వికెట్ కీపర్), మార్కస్ స్టొయినీస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ , శశాంక్ సింగ్, నేహాల్ వధేరా, మార్కో జాన్సెన్, హర్‌ప్రీత్ బార్, అర్ష్ దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.గుజరాత్ టైటాన్స్ : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, వాషింగ్టన్ సుందర్, రషీద్ ఖాన్, మహ్మద్ సిరాజ్, సాయి కిషోర్, కగిసో రబాడ, ప్రసిద్ధ్ కృష్ణ

# వైజాగ్ పిచ్ అంటే.. ఊపొస్తుందతనికి : వెనుకా ముందు చూడడు




ఐపీఎల్ 2025 సీజన్ 18వ ఎడిషన్‌లో ఎట్టకేలకు ఓ థ్రిల్లర్ చూసే అవకాశం లభించింది తెలుగు నేలపై. ఢిల్లీ కేపిటల్స్‌పై గెలిచి తీరుతుందనుకున్న లక్నో సూపర్ జెయింట్స్.. మట్టికరిచింది. గెలుపు అంచుల్లో నిలిచిన ఆ జట్టు పరాజయాన్ని చవి చూడాల్సొచ్చింది.. ఒకే ఒక్కడి వల్ల.ఢిల్లీ బోణీ..సోమవారం రాత్రి విశాఖపట్నంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ కేపిటల్స్.. ఇంకా మూడు బంతులు మిగిలివుండగానే ఈ స్కోర్‌ను అధిగమించింది. తొమ్మిది వికెట్ల నష్టానికి 211 పరుగులతో విజయాన్ని అందుకుంది.

ఢిల్లీ ఇన్నింగ్‌లో అసలు హీరో అశుతోష్ శర్మ. 12.3 ఓవర్లల్లో 113 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయి, ఓటమి తప్పదనుకున్న దశలో క్రీజ్‌లోకి దిగిన అశుతోష్ వీరవిహారం చేశాడు. గెలవాలంటే- 45 బంతుల్లో 97 పరుగులు అవసరం. అలాంటి పరిస్థితుల్లో భారీ షాట్లతో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు.చివరి ఓవర్లల్లో..రవి బిష్ణోయ్ వేసిన 18వ ఓవర్ చివరి మూడు బంతుల్లో 12 పరుగులు కొట్టాడు. ఆ తరువాతి ఓవర్‌లోనూ అతని దూకుడు కొనసాగింది. అతని ప్రతాపానికి ప్రిన్స్ యాదవ్ బలి అయ్యాడు. ఆ ఓవర్ చివరి మూడు బంతుల్లో 12 పరుగులు రాబట్టడంతో ఈక్వేషన్లు మొత్తం మారిపోయాయి. అంతరం ఆరు బంతులకు ఆరు పరుగులుగా తేలింది.చివరి ఏడు బంతుల్లో ..చివరి ఓవర్ తొలి రెండు బంతులను మోహిత్ శర్మ ఎదుర్కొన్నాడు. షాబాజ్ అహ్మద్ వేసిన ఓవర్ అది. రెండో బంతికి సింగిల్ తీశాడు. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. జట్టుకు ఘన విజయాన్ని అందించాడు. అతను ఎదుర్కొన్న చివరి ఏడు బంతుల్లో 34 పరుగులు వచ్చాయంటే అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు. 6,4,6,2,6,4,6.. పరుగులు రాబట్టుకున్నాడు.అచ్చొచ్చిన పిచ్..నిజానికి- అశుతోష్ శర్మకు బాగా అచ్చొచ్చిన పిచ్.. విశాఖపట్నం. గతంలో ఇదే పిచ్‌పై దుమ్ము లేపాడు. గత ఏడాది సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇదే వైజాగ్ పిచ్‌పై సత్తా చాటాడు. ది బెస్ట్ ఫినిషర్‌గా నిలిచాడు. అదే దూకుడు ఐపీఎల్ 2025లోనూ కొనసాగిస్తోన్నాడు అశుతోష్ శర్మ.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో..సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో రైల్వేస్ తరఫున అయిదు మ్యాచ్‌లు ఆడాడు అశుతోష్. 164 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆ టోర్నమెంట్‌లో అతని వ్యక్తిగత అత్యధిక స్కోరు.. 59 (నాటౌట్). బ్యాటింగ్ యావరేజ్ 82. 167.34 స్ట్రైక్ రేట్‌తో స్కోర్ బోర్డ్‌ను పరుగులు పెట్టించాడు.మంచి బోణీ కొట్టినట్టే..తాజాగా ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మంచి బోణీ కొట్టినట్టయింది ఈ మెరుపు ఇన్నింగ్‌తో. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బౌలర్లపై సునామీలా విరుచుకుపడ్డాడు. 31 బంతుల్లో 66 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.ఈ స్థాయిలో చెలరేగి ఆడటానికి గల కారణాలను వివరించాడు అశుతోష్. విశాఖపట్నం స్టేడియంలో సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఆడానని, ఆ అనుభవం ఇప్పుడు అక్కరకొచ్చిందని అన్నాడు. వైజాగ్ పిచ్ ఎలా ఉంటుందనేది తనకు బాగా తెలుసునని, ఇక్కడి స్థితిగతులను సులభంగా అర్థం చేసుకోగలిగానని వ్యాఖ్యానించాడు. ఇక్కడి వికెట్ ఉపయోగపడిందని పేర్కొన్నాడు.ఎప్పటికప్పుడు ఆటతీరును మార్చుకుంటూ..దేశీయ క్రికెట్‌లో నేర్చుకున్న అనుభవాలను ఐపీఎల్ సీజన్‌లో వర్తింపజేసుకుంటోన్నానని, తనపై తనకు నమ్మకంగా ఉందని చెప్పాడు. నిజానికి- దూకుడుగా ఆడటం తన స్టైల్ కాదని, జట్టు పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన ఆటతీరును మార్చుకోవడానికి రంజీ మ్యాచ్‌లు ఉపయోగపడ్డాయని, ఆ అనుభవంతోనే చివరి ఓవర్ వరకు బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నానని అన్నాడు.

# ఏడు బంతులతో.. ఓవర్‌నైట్ స్టార్ : టీమిండియా మాజీకి డెడికేట్

ఐపీఎల్ 2025 సీజన్ 18వ ఎడిషన్‌లో ఎట్టకేలకు ఓ థ్రిల్లర్ చూసే అవకాశం లభించింది తెలుగు నేలపై. ఢిల్లీ కేపిటల్స్‌పై గెలిచి తీరుతుందనుకున్న లక్నో సూపర్ జెయింట్స్.. మట్టికరిచింది. గెలుపు అంచుల్లో నిలిచిన ఆ జట్టు పరాజయాన్ని చవి చూడాల్సొచ్చింది.. ఒకే ఒక్కడి వల్ల.సోమవారం రాత్రి విశాఖపట్నంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ కేపిటల్స్.. ఇంకా మూడు బంతులు మిగిలివుండగానే ఈ స్కోర్‌ను అధిగమించింది. తొమ్మిది వికెట్ల నష్టానికి 211 పరుగులతో విజయాన్ని అందుకుంది.ఢిల్లీ ఇన్నింగ్‌లో అసలు హీరో అశుతోష్ శర్మ. 12.3 ఓవర్లల్లో 113 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయి, ఓటమి తప్పదనుకున్న దశలో క్రీజ్‌లోకి దిగిన అశుతోష్ వీరవిహారం చేశాడు. గెలవాలంటే- 45 బంతుల్లో 97 పరుగులు అవసరం. అలాంటి పరిస్థితుల్లో భారీ షాట్లతో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. 31



బంతుల్లో 66 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రవి బిష్ణోయ్ వేసిన 18వ ఓవర్ చివరి మూడు బంతుల్లో 12 పరుగులు కొట్టాడు. ఆ తరువాతి ఓవర్‌లోనూ అతని దూకుడు కొనసాగింది. అతని ప్రతాపానికి ప్రిన్స్ యాదవ్ బలి అయ్యాడు. ఆ ఓవర్ చివరి మూడు బంతుల్లో 12 పరుగులు రాబట్టడంతో ఈక్వేషన్లు మొత్తం మారిపోయాయి. అంతరం ఆరు బంతులకు ఆరు పరుగులుగా తేలింది.చివరి ఓవర్ తొలి రెండు బంతులను మోహిత్ శర్మ ఎదుర్కొన్నాడు. షాబాజ్ అహ్మద్ వేసిన ఓవర్ అది. రెండో బంతికి సింగిల్ తీశాడు. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. జట్టుకు ఘన విజయాన్ని అందించాడు. అతను ఎదుర్కొన్న చివరి ఏడు బంతుల్లో 34 పరుగులు వచ్చాయంటే అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు. 6,4,6,2,6,4,6.. పరుగులు రాబట్టుకున్నాడు. విన్నింగ్ షాట్ కొట్టిన తరువాత- టీమ్ బ్యాటింగ్ కన్సల్టెంట్ కెవిన్ పీటర్సన్‌కు థ్యాంక్స్ చెప్పాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ సందర్భంగా అతను మాట్లాడాడు. కెవిన్ ఇచ్చిన టిప్స్ తన బ్యాటింగ్ స్టైల్‌ను మెరుగుపర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని, దాని ఫలితంగానే ఈ ఇన్నింగ్ ఆడగలిగానని అన్నాడు.ఈ మెరుపు ఇన్నింగ్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్‌ను టీమిండియా మాజీ క్రికెటర్‌కు శిఖర్ ధావన్‌కు అంకితం చేశాడు అశుతోష్ రాణా.

## అనాథలకు ఫ్రీగా ఐపీఎల్ మ్యాచ్
### ఆంధ్రా క్రికెట్ సంఘం దాతృత్వం

ఆంధ్రా క్రికెట్ సంఘం మరోసారి తన దాతృత్వం చాటుకుంది. ఐపీఎల్ మ్యాచ్ చూడాలనే అనాథ పిల్లల కోరిక తీర్చింది. అయితే వేలకు వేలు టికెట్లు కొని కాదు.. ఉచితంగానే వారు ఐపీఎల్ మ్యాచ్ తిలకించేందుకు సాయం చేసింది. ఇందుకోసం ఆంధ్రా క్రికెట్ సంఘం తన సొంత నిధుల్లో నుంచి 30 ఐపీఎల్ టికెట్లు కొనుగోలు చేసి



మరీ వారికి ఐపీఎల్ మ్యాచ్ చూపించింది. ఈ అరుదైన ఘటనకు విశాఖలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికైంది.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అధ్యక్షుడిగా ఉన్న ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఉన్న విశాఖపట్నం స్టేడియంలో నిన్న ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ చూడాలని భావించిన 30 మంది అనాథల కోరిక తెలుసుకున్న ఆంధ్రా క్రికెట్ సంఘం తామే టికెట్లు కొనేందుకు ముందుకొచ్చింది. వాస్తవానికి ఐపీఎల్ ఫ్రాంచైజీలను అడిగితే ఉచితంగానే వీరికి పాసులు ఇప్పించే వీలుంది. అయినా టికెట్లు కొని మరీ అనాథలకు ఐపీఎల్ మ్యాచ్ చూడాలన్న కోరిక తీర్చింది.వైజాగ్ లోని పాపా హెూమ్ అనాథ శరణాలయానికి 30 టికెట్లు తన సొంత నిధులతో కొని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందించింది. మ్యాచ్ ను వీక్షించేందుకు విచ్చేసిన చిన్నారులకు ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎసిఎ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కావాల్సిన సదుపాయాలు దగ్గరుండి చూశారు. కాసేపు వారితో సరదాగా కబుర్లు చెప్పారు. తమకు మ్యాచ్ చూసే అవకాశం కల్పించిన ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆ చిన్నారులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.


## కొత్త ఛైర్మన్ సూపరు.. సెబీ సభ్యుల ఆస్తుల వెల్లడికి ప్రతిపాదన



సెబీ కొత్త ఛైర్మన్ గా బాధ్యతలు తీసుకుని నెల రోజులు కూడా గడువకముందే తానేంటో చూపిస్తున్నారు తుహిన్ కాంత పాండే భారత స్టాక్ మార్కెట్లను ముందుకు తీసుకువెళ్లేందుకు చకచకా చర్యలు తీసుకోవడమే కాకుండా సెబీ పారదర్శకు పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెబీ ఛైర్మన్ పాండే సూపరంటూ మార్కెట్ వర్గాల్లో ప్రశంసలు వెల్లివిరుస్తున్నాయి. తాజాగా సెబీ సభ్యుల ఆస్తుల వెల్లడికి ప్రతిపాదించారు పాండే. సెబీ బోర్డు సభ్యులు, అధికారుల ఆస్తులు, అప్పుల వివరాలు తెలియజేసేలా సమగ్ర నిబంధనలపై సమీక్ష నిర్వహించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయబోతున్నారు.అదానీ గ్రూప్ వ్యవహారంలో సెబీ మాజీ ఛైర్‌పర్సన్ మాధవిపురి బచ్‌పై గతంలో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారుల లావాదేవీల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పాండే తెలిపారు. దీనివల్ల ఇక మీదట అధికారులు, ఇతర సెబీ సిబ్బంది తమ ఆస్తులు, అప్పులు, పెట్టుబడులకు సంబంధించి వివరాల వెల్లడి చేయాల్సి ఉంటుంది. సిబ్బంది పరస్పర విరుద్ధ ప్రయోజనాల నిబంధనలపై కమిటీ క్లారిటీ ఇవ్వబోతోంది.సెబీపై మరింతగా విశ్వాసం పెంపొందించాలంటే ఈ నిబంధనలను సమీ క్షించాలని పాండే కృతనిశ్చయంతో ఉన్నారు. అంతేకాదు బోర్డు సభ్యులు, అధికారుల నైతిక ప్ర వర్తన, జవాబుదారీతనం, పారదర్శకతను నెలకొల్పాలన్నదే ఈ కమిటీ ఉద్దేశమని పాండే స్పష్టం చేశారు.

## ఒయో రూమ్స్ కోసం ఆధార్ ఉపయోగిస్తున్నారా.. అయితే ఇలా చేయండి

దేశంలో హెూటళ్లు లేదా %ఓూ% రూమ్స్ బుకింగ్ ట్రెండ్ క్రమంగా పెరిగిపోయింది. ప్రధానంగా యువత వీటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కానీ వీటి బుకింగ్ విషయంలో ఆధార్ కార్డ్ చూపించడం తప్పనిసరిగా మారింది. కస్టమర్ల భద్రత, వారి గుర్తింపు సమాచారాన్ని నిర్ధారించడానికి ఈ పద్ధతిని పాటిస్తున్నారు. అయితే ఆధార్ కార్డ్



వివరాలను వారితో పంచుకునే విషయంలో ఓ సురక్షిత విధానం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. అదే మాస్క్డ్ ఆధార్ కార్డ్. దీనిని ఉపయోగించి మీరు మీ ఆధార్ భద్రతను కాపాడుకోవచ్చని అంటున్నారు.అసలు మాస్క్డ్ ఆధార్ కార్డ్ అంటే ఏంటి?మాస్క్డ్ ఆధార్ కార్డ్ అనేది ఆధార్ కార్డుని డిజిటల్ రూపంలో చూపించే ఒక ఆప్షన్. దీనిలో మీ ఆధార్ నంబర్ చివరి 4 అంకెలు మాత్రమే కనిపిస్తాయి. మిగిలిన 12 అంకెలు కనిపించకుండా ఉంటాయి. దీనివల్ల, మీ వ్యక్తిగత సమాచారం పబ్లిక్‌గా తెలిసేందుకు అవకాశం ఉండదు.


## స్వల్ప లాభాల్లో గట్టెక్కిన నిఫ్టీ, సెన్సెక్స్ రెడ్ లో బ్యాంక్ నిఫ్టీ



ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిశాయి. నిఫ్టీ, సెన్సెక్స్ స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ మాత్రం 97 పాయింట్ల స్వల్ప నష్టాలతో ముగించింది. ఈ ఉదయం మార్కెట్ ఓపెనింగ్ గ్యాప్ అప్ తో ప్రారంభమై వరుసగా ఏడవ రోజు గ్రీన్ లో నిలిచింది. ఆ తర్వాత తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 32 పాయింట్లు పుంజుకొని 78,017 వద్ద నిలిచింది. నిఫ్టీ 10 పాయింట్లు పెరిగి 23,668 దగ్గర నిలిచింది. అటు, డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రూ. 85.68 వద్ద ఉంది.బ్యాంక్ నిఫ్టీ ఇవాళ రెడ్ లో క్లోజైంది. 97 పాయింట్లు కోల్పోయి 51,607 దగ్గర నిలిచింది. ఫిన్ నిఫ్టీ 28 పాయింట్లు పెరిగి 25,086 దగ్గర ముగియగా, బ్యాంకెక్స్ 64 పాయింట్లు కోల్పోయి 59,580 దగ్గర ముగిసింది. అటు, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా నష్టాల్లో ముగిశాయి.

# రిషభ్ పంత్ చేసిన ఆ తప్పు.. ఎంత పెద్ద మూల్యం చెల్లించాల్సి వచ్చిందంటే..

ఒక్క క్యాచ్ వదిలేస్తే మ్యాచ్‌ను దాదాపు వదిలేసినట్టే. సోమవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో అలాంటి పరిస్థితే ఎదురైంది. విశాఖపట్నం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ జట్టుపై ఢిల్లీ టీమ్ అనూహ్య విజయం సాధించింది.టీ-20 క్రికెట్ అంటే వేగానికి మారు పేరు. మైదానంలో ఉన్న ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఆటగాళ్లు చేసే చిన్న తప్పు కూడా మ్యాచ్ స్వరూపాన్ని మార్చేస్తుంది. ఒక్క క్యాచ్ వదిలేస్తే మ్యాచ్‌ను దాదాపు వదిలేసినట్టే. సోమవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో అలాంటి పరిస్థితే ఎదురైంది. విశాఖపట్నం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ జట్టుపై ఢిల్లీ టీమ్ అనూహ్య విజయం సాధించింది.నిజానికి ఈ మ్యాచ్‌లో 14వ ఓవర్ వరకు మ్యాచ్ లఖ్‌నవూ చేతిలోనే ఉంది. ఏడు ఓవర్లకే సగం ఢిల్లీ జట్టు పెవిలియన్‌లో కూర్చుంది. అప్పటికి జట్టు స్కోరు కేవలం 66 పరుగులే. ఇక, లఖ్‌నవూ విజయం ఖాయం అనుకున్న దశలో అశుతోష్ శర్మ (66 నాటౌట్) బౌండరీలతో విరచుకుపడి ఢిల్లీ టీమ్‌ను గెలిపించాడు. అయితే చివరి ఓవర్లో ఢిల్లీ చివరి బ్యాటర్ మోహిత్‌ను స్టంపౌట్ చేసే అవకాశం లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ వచ్చింది. షాబాజ్ లెగ్‌సైడ్ వేసిన బంతిని పంత్ పట్టుకోలేకపోయాడు. క్రీజు నుంచి చాలా దూరంగా ముందుకు వెళ్లిపోయిన మోహిత్‌ను పంత్ అవుట్ చేయలేకపోయాడు.పంత్ ఆ స్టంపౌట్ చేసి ఉంటే ఢిల్లీ చివరి వికెట్ కూడా కోల్పోయి మ్యాచ్ ఓడిపోయి ఉండేది. అవుటయ్యే ప్రమాద నుంచి తప్పించుకున్న మోహిత్ రెండో బంతికి సింగిల్ తీసి అశుతోష్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. మూడో బంతిని అశుతోష్ సిక్సర్‌గా మలిచి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. పంత్ చేసిన ఆ ఖరీదైన తప్పు కారణంగా ఢిల్లీ గెలిచేసింది. పంత్ మిస్ చేసిన ఆ స్టంపింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం



అదృష్టం తలుపుతట్టడం ఆలస్యమైతే అయిందిగానీ... ఆ అమ్మడి స్పీడ్ ఇప్పుడు మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కి నెట్టేస్తోంది. ఆ స్పీడ్ చూస్తోంటే... త్వరలోనే టాప్ చైర్ ఎక్కేలా కనిపిస్తోంది. ఆ బ్యూటీ ఎవరో భాగ్యశ్రీ బోర్సే. కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది భాగ్యశ్రీ బోర్సే నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా..ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా తనదే అనేస్తోంది.'మిస్టర్ బచ్చన్' టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిందీ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే నటన పరంగా, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసింది. సినిమా ఫ్లాప్ గా నిలిచినప్పటికి ఈ భామ క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఓ సినిమా అలా సెట్స్ పైకి వెళ్లగానే.. మరో క్రేజీ ప్రాజెక్ట్కు సైన్ చేస్తోంది. ఇంకా చెప్పాలంటే రాబోయే సినిమాలన్నీ ఈ భామవే. అంతే కాదు స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతుంది. ప్రజెంట్ దుల్కర్ సల్మాన్ తో 'కాంత' మూవీ చేస్తోంది. విజయ్ దేవరకొండతో 'కింగ్ డమ్' చేస్తోంది. దీనితో పాటు రామ్ పోతినేనితో రొమాన్స్ చేయనుంది. అయితే ఈ మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. 'కింగ్ డమ్' మేలో రిలీజ్ అవుతోంది. ఇక రామ్ తో చేస్తున్న మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే షూటింగ్ కంప్లీట్ చేసుకోనుంది. ఈ సినిమా ఈ ఏడాది సెకండాఫ్ లో రిలీజ్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. దుల్కర్ తో చేస్తున్న 'కాంత' మూవీ ఇయర్ ఎండింగ్ లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఏడాదిలో మూడు సినిమాలు రిలీజ్ లో పెట్టిందీ చిన్నది. ఇందులో ఏ సినిమాకైనా హిట్ టాక్ వస్తే... బ్యూటీ దూకుడు నెక్ట్స్ లెవల్లో ఉండనుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి వరుస ఫ్లాపులు వచ్చినప్పటికి కూడా కెరీర్ లో చేతినిండా అవకాశాలను దక్కించుకుంటూ ఆశ్చర్య పరుస్తోంది అమ్మడు. మరీ ఈ బ్యూటీ ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలంటే మరికొంత కాలంగా ఆగాల్సిందే.

## కుక్కతో కలిసి ఆ పని చేస్తున్న స్టార్ హీరోయిన్..



దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ త్రిష తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఒకప్పుడు తెలుగు, తమిళం, కన్నడ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. తెలుగులో కూడా దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ, నాగార్జున.. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఇక మధ్యలో కాస్త బ్రేక్ తీసుకున్న ఈ భామ.. సెకండ్ ఇన్నింగ్స్ లోనూ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో దాదాపు 7 సినిమాలకు పైనే ఉన్నాయి.సినిమాల పరంగానే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉండే త్రిష.. తన చిత్రాల గురించే కాకుండా, పర్సనల్ లైఫ్ గురించి కూడా పలు ఆసక్తికర పోస్టులు పెడుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే త్రిష లేటెస్ట్ గా పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు ఫుల్ వైరల్ గా మారింది. తన కుక్క పిల్లతో కలిసి మార్నింగ్ వర్క్ అవుట్ చేస్తున్న వీడియోను షేర్ చేసింది త్రిష. దానికి 'మార్నింగ్ షైనింగ్స్' అనే క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది.దీంతో 40ఏళ్ల వయసులో కూడా ఆమె అందం ఏ మాత్రం తగ్గలేదని, త్రిష తగ్గేదే లే అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# ఇకపై అలా చేయను.. డేవిడ్ వార్నర్‌కు రాజేంద్ర ప్రసాద్ క్షమాపణ



స్టార్ హీరో నితిన్, శ్రీలీల కలిసి నటించిన చిత్రం 'రాబిన్ హుడ్'. వెంకీ కుడుముల తెరకెక్కించిన ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఆస్ట్రేలియా ప్లేయర్ గానే కాకుండా, సన్ రైజర్స్ హైదరాబాద్ టీం తరపున కూడా ఆడి తెలుగు రాష్ట్రాల్లో సూపర్ క్రేజ్ తెచ్చుకున్నారు డేవిడ్ వార్నర్. ఈ సినిమాలో ఆయన కూడా ఒక ప్రత్యేక పాత్రలో నటించారు. ఈ మూవీ ఈనెల 28న థియేటర్లలో సందడి చేయనున్న తరుణంలో.. రీసెంట్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఫంక్షన్ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి నటీనటులతో పాటు రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్ కూడా హాజరయ్యారు. దొంగ ముంలిలికొడుకు వార్నర్.. రాజేంద్రప్రసాద్ ను ఏకిపారేస్తున్న నెటిజన్లు

ఈ క్రమంలోనే రాజేంద్ర ప్రసాద్.. డేవిడ్ వార్నర్ పై సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్‌ను ఉద్దేశించి చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. దాంతో నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. సీనియర్ నటుడు అయిన రాజేంద్ర ప్రసాద్ అలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ఏకిపారేశారు. దాంతో ఈ వివాదానికి చెక్ పెట్టేందుకు రాజేంద్రప్రసాద్ సోషల్ మీడియా వార్నర్ కు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు పోస్ట్ చేసిన వీడియోలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఐలవ్ వార్నర్.. ఐ లవ్ క్రికెట్.. డేవిడ్ వార్నర్ లవ్ అవర్ ఫిలిమ్స్.. లవ్ అవర్ యాక్టింగ్. రాబిన్ హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో వార్నర్ పై అనుకోకుండా నోటి నుంచి మాట దొర్లింది. అది ఉద్దేశ్య పూర్వకంగా మాట్లాడింది కాదు. మేమంతా ఒకరికొకరం క్లోజ్ అయిపోయాం. తన వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధపడితే క్షమించండి అంటూ తెలిపారు. ఇక ముందు ఇలా జరగదు.. జరగకుండా చూసుకుంటానని వ్యాఖ్యానించారు. మార్చి 28న రాబిన్ హుడ్ సినిమాను అందరూ చూడాలని కోరారు.అంతకు ముందు ఏమన్నారంటే..హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల కలిసి ఈ వార్నర్ ను పట్టుకొచ్చారు.

## రెండో బిడ్డకు జన్మనిచ్చిన మెగా హీరోయిన్.. ఇక్కడే అసలు ట్విస్ట్..తండ్రులు వేర్వేరు




అమీజాక్సన్.. ఈ భామ పేరును కొత్తగా పరిచియం చేయాల్సిన పనిలేదు. బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అమీ జాక్సన్...బ్రిటిష్ – ఇండియన్ అనే సంగతి అందరికి తెలిసిందే. అయితే అమీ జాక్సన్ తమిళ సినిమాల ద్వారానే ఎక్కువ ఫేమస్ అయింది. మదరాజుపట్నం, ఎవడు, ఐ, రోబో 2.. లాంటి పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. కెరీర్ పిక్ టైంలోనే ఇంగ్లాండ్‌కి చెందిన జార్జ్ అనే ఓ వ్యక్తితో ప్రేమాయణం నడిపింది.మూడేళ్లు అతనితో లివింగ్ రిలేషన్ కొనసాగించిన అమీ జాక్సన్...పెళ్లికి ముందే అతనితో ఓ బిడ్డను కూడా కనేసింది.కొన్నాళ్లు బాగానే సాగిన వీరి సహజీవనంలో అభిప్రాయభేదాలు రావడంతో ప్రియుడు జార్జ్‌కు గుడ్ బై చెప్పేసింది.కొంతకాలం సింగిల్‌గా ఉన్న అమీ జాక్సన్ ..మరో వ్యక్తితో రిలే0షన్‌ను కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది.ఎడ్ వెస్ట్‌విక్ అనే బ్రిటిష్ నటుడితో ఈ అమ్మడు రిలేషన్ మెయిన్‌టైన్ చేసింది. మొత్తానికి ఎడ్ వెస్ట్‌విక్‌ను వివాహం చేసుకుంది. దీంతో అమ్మడు రెండోసారి గర్భవతి అయింది. ఈ విషయాన్ని అమీజాక్సన్ స్వయంగా తన సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది.ఆ మధ్య అమీజాక్సన్ బేబీ బంప్‌తో లేటెస్ట్ ఫొటో షూట్ చేసింది. దీనికి సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి కాస్తా వైరల్‌గా మారాయి. తాజాగా అమీజాక్సన్ రెండో బిడ్డకు జన్మనిచ్చింది.
ఈ విషయాన్నీ సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది.

# పెళ్లి తర్వాత మహేష్ బాబును గాఢంగా ప్రేమించిన తెలుగు హీరోయిన్



సూపర్ స్టార్ మహేష్ బాబు క్రేజ్ గురించి ప్రత్యేకం చెప్పాల్సిన పనిలేదు. కృష్ణ వారసుడుగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన మహేష్ బాబు అనతి కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. మురారి, ఒక్కడు, అతడు, పోకిరి, దూకుడు, శ్రీమంతుడు వంటి సూపర్ హిట్లతో అగ్ర స్థానానికి చేరువయ్యారాయన. మురారి, ఒక్కడు, అతడు, పోకిరి, దూకుడు, శ్రీమంతుడు , భరత్ అనే నేను, మహర్షి వంటి సూపర్ హిట్లతో అగ్ర స్థానానికి చేరువయ్యారాయన.సంక్రాంతికి మహేష్ బాబు నటించిన గుంటూరు కారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా యావరేజ్‌గా నిలిచింది. మహేష్ బాబు ప్రస్తుతం దర్శక ధీరుడు రాజమౌళి సినిమాలో నటించడానికి రెడీ అవుతున్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు తన లుక్‌ను మొత్తం మార్చేశారు. గెడ్డం, జుట్టు ఫుల్‌గా పెంచేసి కొత్త లుక్‌లో కనిపిస్తున్నారుఇదే సమయంలో మహేష్ బాబుతో నటించిన హీరోయిన్లు సైతం స్టార్‌లుగా ఎదిగారు.మహేష్ బాబు సరసన నటించిన హీరోయిన్లు చాలామంది సూపర్ క్రేజ్‌తో దూసుకుపోతున్నారు. ఎంతో మంది హీరోయిన్‌లకు మంచి లైఫ్‌ను ఇచ్చారు మహేష్ బాబు.పోకిరి'తో ఇలియానా, 'దూకుడు'తో సమంత, 'ఒక్కడు'తో భూమిక, 'అతడు'తో త్రిష వంటి హీరోయిన్లు టాప్ స్థానానికి చేరుకున్నారు. ఇదిలా ఉంటే మహేష్ బాబుతో ఓ హీరోయిన్ ఏకంగా అతన్ని ప్రేమించిందట.మహేష్ బాబుకు పెళ్లై, పిల్లలు ఉన్నారని తెలిసిన కూడా అతన్ని గాఢంగా ప్రేమించిందట సదరు హీరోయిన్. ఆ హీరోయిన్ మరెవరో కాదు..కాజల్ అగర్వాల్. మహేష్ బాబుతో కలిసి కాజల్ రెండు సినిమాల్లో నటించింది.బిజినెస్ మెన్ ,బ్రహ్మోత్సవం సినిమాల్లో వీరిద్దరు కలిసి నటించారు. బిజినెస్ మెన్ సినిమాలో అయితే ఏకంగా వీరిద్దరు లిప్ లాక్ కూడా చేశారు. ఆ సమయంలోనే మహేష్‌ను కాజల్ ఇష్టపడిందనే వార్తలు వినిపించాయి. కాజల్ అగర్వాల్ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు కెరీర్‌లోనే డిజాస్టర్‌గా నిలిచిన బ్రహ్మోత్సవం సినిమా తనకు ఫేవరెట్ అని తెలిపింది.దీంతో మహేష్ బాబుపై ఇష్టంతోనే అలా చెప్పిందనే రూమర్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ఆ సినిమాలో తన క్యారెక్టర్ రియల్ లైఫ్ క్యారెక్టర్‌కి చాలా దగ్గరగా ఉంటుందని కాజల్ చెప్పుకొచ్చింది. అయితే ఇదింతా కూడా కేవలం ఊహాగానాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ఆ తర్వాత కాజల్ గౌతమ్ కిచ్‌లును అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకుంది. దీంతో ఇదింతా కేవలం ప్రచారమే అని తేలిపోయింది.

## టిక్కెట్ రేట్ల పెంపుపై నిర్మాతల వివరణ




నితిన్ శ్రీలీల జంటగా నటించిన 'రాబిన్ హుడ్' మూవీ మార్చి 28న విడుదల కాబోతోంది. వెంకి కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని నిర్మించింది. ఈ సినిమా టిక్కెట్ రేట్లను ఏపీలో పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. సింగిల్ థియేటర్లలో యాభై రూపాయలు, మల్టీప్లెక్స్ థియేటర్లలో 75 రూపాయలు పెంచుకోవచ్చని తెలిపింది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో థియేటర్ కు జనాలు రావడమే తగ్గిపోయిన నేపథ్యంలో నితిన్ సినిమాకు సైతం టిక్కెట్ రేట్లు పెంచడం భావ్యం కాదంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. బహుశా దాని కారణంగానే కావచ్చు... చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. టిక్కెట్ రేట్ల పెంపుపై వివరణ ఇచ్చింది.'రాబిన్ హుడ్' సినిమా టిక్కెట్ రేట్లు పెంచిన మాట వాస్తవం కాదని చెబుతూనే, ఆంధ్రప్రదేశ్ లో ఎంపిక చేసిన ప్రీమియర్ లొకేషన్ లోని కొన్ని థియేటర్లలో మాత్రమే ఈ పెంపు వర్తిస్తుందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ లోని మిగిలిన కేంద్రాలతో పాటు తెలంగాణ అంతటా మామూలు రేట్లకే సినిమాను ప్రదర్శిస్తున్నామని స్పష్టం చేసింది. ప్రేక్షకులకు సరసమైన ధరకు వినోదాన్ని అందించాలన్నదే తమ లక్ష్యమని, అందుకనే రెగ్యులర్ టిక్కెట్ ప్రైస్ కే సినిమాను వివరణ ఇచ్చింది.

## బ్లడ్ క్యాన్సర్‌తో షిహాన్ హుసైని మృతి




ప్రముఖ కోలీవుడ్ నటుడు షిహాన్ హుసైని కన్నుమూశారు. కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదిక తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం, హీరో పవన్‌క ల్యాణ్‌కు హుసైని మార్షల్ ఆర్ట్స్, కరాటే, కిక్ బాక్సింగ్‌లో శిక్షణ ఇచ్చారు. హుసైని మృతిపై దక్షిణాది సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. షిహాన్ హుసైని 1986లో విడుదలైన 'పున్నగై మన్నన్' చిత్రం ద్వారా కోలీవుడ్ కు పరిచయమయ్యారు. పలు చిత్రాల్లో నటించిన ఆయనకు విజయ్ హీరోగా నటించిన 'బద్రి' సినిమాతో మంచి గుర్తింపు లభించింది.

# జపాన్‌లో తారక్ సందడి మామూలుగా లేదు..



'ఆర్‌ఆర్‌ఆర్'సినిమాతో తారక్‌కు జపాన్‌లో ఫాలోయింగ్ బాగా పెరిగింది. తాజాగా నెట్టింట వైరల్ అవుతున్న వీడియోలు చూస్తుంటే తారక్ అంటే పడి చచ్చేంత అభిమానం అక్కడివారు చూపిస్తున్నారు. తాజాగా అక్కడి లేడీ ఫ్యాన్ ఫాలోయర్స్ తారక్ కటౌట్ పెట్టి సెలబ్రేషన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్‌కి జపాన్లో ఉన్న క్రేజ్ నేపథ్యంలో 'దేవర' సినిమాను జపాన్‌లో విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమయ్యారు. అక్కడి డిస్ట్రిబ్యూటర్స్ సినిమాను భారీ ఎత్తున విడుదలకు ప్లాన్ చేశారు. మార్చి 28న 'దేవర' సినిమా జపాన్‌లో విడుదల కాబోతున్న నేపథ్యంలో ఎన్టీఆర్ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. మొదటి రోజు ప్రమోషన్స్‌లో భాగంగా ప్రివ్యూ థియేటర్‌లో అభిమానులతో కలిసి సందడి చేశారు. థియేటర్‌లో సినిమాలోని ఆయుధ పూజ సాంగ్‌కి డాన్స్ చేశారు.జీజ.యజూస్త్రఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానుల ఉత్సాహం చూసి తారక్ మరింత ఉత్సాహంగా సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. రెండో రోజు ప్రమోషన్స్‌లో తారక్ స్టైలిష్, కూల్ లుక్‌లో సర్‌ప్రైజ్ చేశారు. ఈ ఫొటోలు చూస్తుంటే తారక్ బరువు తగ్గినట్లు తెలుస్తోంది. అయితే ప్రశాంత్ నీల్, వార్–2 చిత్రాల కోసం తారక్ బరువు తగ్గి స్లిమ్ అయినట్లు తెలుస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సొంతం చేసుకుంది. వంద రోజులకు పైగా ప్రదర్శింపబడ్డ ఆ సినిమా హాలీవుడ్ సినిమాల స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ఇప్పుడు 'ఆర్‌ఆర్‌ఆర్' వసూళ్ల రికార్డ్‌ను బ్రేక్ చ్టేస విధంగా దేవర సినిమాను విడుదల చేయబోతున్నారు. పెద్దగా పోటీ లేక పోవడంతోపాటు ఎక్కువ స్క్రీన్స్‌లో సినిమాను విడుదల చేయబోతున్న కారణంగా దేవర సినిమా కచ్చితంగా జపాన్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861